# గోవర్ధనాచార్య
# సప్తశతీసారము

(Scholar's edition)

శిరోమణి

సన్నిధానము సూర్యనారాయణ శాస్త్రి

*Proficient in Oriental Learing.*

తెలుఁగు పండితుఁడు, మహాబూబ్ కాలేజీ

సికింద్రాబాద్.

ప్రథమముద్రణము.

ప్రతులు - 500.

వెంకట్రామ్ పవర్ ప్రెస్

ఏలూరు 1936

సర్వస్వామ్య సం

# ఉపోద్ఘాతము.

సంస్కృత భాషావర్ణమున జన్మించిన కావ్య రత్నములలో "అమరుకకవేరేకః శ్లోకః ప్రబంధశతాయతే" అను కీర్తిని వహియించిన "అమరు కావ్యమును" ఎల్లవిధముల దత్సదృశమనఁదగిన గోవర్ధనాచార్యకృతమగు 'ఆర్యాసప్తశతియుఁ' గడుంగడురసవత్తరములని యెల్లవిద్వాంసులచే శిరసావహింపఁబడి యున్నవి. ఇందొకటి చెఱకుపానకము, మఱొకటి తేనెపాకము. ఈకవు లిరువురును గొప్పధ్వనివేత్తలు.

కవి మొట్టమొదట నేభాషలో గ్రంథమును రచించునో యా గ్రంథమాభాషలో నున్నంతరసవంతముగా నా కవియే దానిని భాషాంతరీకరించినను నుండదు. అట్టియెడఁ గవికన్న భిన్నుడగు ననుబోటియల్పజ్ఞుఁడుసేయు భాషాంతరీకరణమెట్లు మాతృకాగ్రంథమువలె నింపునింపును? భాషాంతరీకృతకావ్యమనఁ గృత్రిమరత్నముగదా! సంస్కృతసాహిత్యనిష్ణాతులగు విద్వాంసులా మాతృకాగ్రంథములను జదివి వానిరసమును బుక్కిటిబంటిగాఁ గ్రోలగలిగిన ట్లాంధ్ర విద్వాంసులకు సాధ్యముగాకుంట నెఱిఁగి పుక్కిటిబంటిగాగానీ, కుత్తుకబంటిగాఁ గానీ గ్రోలింపలేకున్నను వారి కా మాతృకా గ్రంథము యొక్క రసబిందువు నేని రుచిచూపించు నభిలాషతో నేనీ భాషాంతరీకరణమునకుఁ గడఁగితిని. అట్లు గడఁగి నారంభించిన పద్యములఁ గొన్నింటిని భారతి, ఉగాది సంచికలలోఁ బ్రకటింపగా నా గురువర్యులగు బ్రహ్మశ్రీ శతావధాని

వేలూరి శివరామశాస్త్రిగారును, నాగురుసతీర్థ్యులగు వేటూరి ప్రభాకర శాస్త్రిగారును నాపద్యములను ప్రశంసించుచు జాబులువ్రాసి గ్రంథసమాప్తికి నాకుఁ బ్రోత్సాహమిచ్చిరి. వారి దోహదమే లేకున్న నా యీ గ్రంథ వృక్షము ఫలవంతముగాకుండెడిది. కావునఁ బూజ్యులగు నా యిరువురకును నేనెంతయుఁ గృతజ్ఞుఁడను.

మాతృకా గ్రంథమున 700 ఆర్యావృత్తములు గలవు. మొదటనీ గ్రంథమామూలాగ్రముగాఁ దెలిగించితిని. కానీపిమ్మట నాపద్యములలోనుండి నాబుద్ధికి నుత్తమోత్తమముగాఁదోఁచినవానిని మాత్రమే గ్రంథరూపముగాఁ బ్రకటించితిని.

గ్రంథము ముగిసిన రెండేండ్లనుండియు వరాన్వేషణము సేయుచుంటిని. కానీ యింట బిడ్డనుంచుకొని యిల్లిల్లు వెదకిన తల్లివలెనాకుఁ బ్రాణమిత్రుఁడును, వదాన్యశిరోమణియు, రసికావతంసుఁడును, గవితా ప్రియుఁడును, స్వయముగాఁ గవియునగు శ్రీశ్రీశ్రీ దైవముదిన్నె రామారెడ్డిగారిని మొదట విస్మరించి పరిహాస్యుఁడనై పిమ్మట మేలుకొనినన్నుఁ గూర్చి నేనేనవ్వుకొని నా ప్రణయచిహ్నముగా నీచిన్నిపొత్తమును నా కీర్తికాముని కంకితముఁగావించితిని. పరమేశ్వరుఁడాతని కాయురారోగ్యైశ్వర్యములఁ గూర్చుఁగాక.

బుధవిధేయుఁడు,

శిరోమణి సన్నిధానము సూర్యనారాయణశాస్త్రి.

శ్రీ పరదేవతాయైనమః

# కృతిపతి ప్రశంస.

సీ. భక్తులపై స్వర్ణవర్షంబు వర్షింప
    నంబుదాకార దేహంబు మెఱయ
లోకులపాపపుం జీఁకటుల్ వాయింప
    లలితాననేందుమండలము వెలయ
నలుదెస లభయదానమునొందివర్ధిల్లఁ
    జక్కనినాల్గు హస్తములు చెలఁగ
ఆర్త సంత్రాణ పరాయణత్వముఁ దెల్పఁ
    జక్రముఖ్యాయుధ చయముఁ గ్రాల
గీ. "దైవపుందిన్నె" నాఁగ క్షేత్రంబునందు
నవతరించిన యాదినారాయణుండు
వేంకటేశుండు మా రామవిభున కెపుడు
సకలకల్యాణము లొసంగి సాకుఁగాత.
సీ. తలఁపుమోసులు మదిందలఁపూపినంతనే
    బండ్లఁగాయించును బండ్లకొలది
నడచినం గూర్చున్నఁ బరుండిన్న నలుదెసల్
    చరియించు నంగరక్షకతఁబూని
పయిత్రాలు సంకటపక్షిబృందముఁ ద్రోలు
    నలరు చూడ్కుల యొడి సెలలు విసరి
అనుదినంబమిత కల్యాణసందోహంబుఁ
    బంపించుచుండుఁ గప్పంబు పగిది

గీ. జీతమును బత్తెమును లేక చెప్పినట్టి
పనుల నెల్లను జేయు సేవకునిఁ గాఁగ
సలుపుకొన్నాఁడు వేంకటేశ్వరుని నిండు
భక్తిఁ గాన్పించి రామభూపాలమౌళి.

సీ. కవికోకిలములకుఁ గమ్మని గానమా
ధుర్యంబుఁ బెనుచు చైత్రుండతండు
ప్రాచీనమగు కళావనము దోహదముచే
వికసింపఁ జేయు పాలకుఁడతండు
ఎల్లకాలంబు నవ్వించుచుఁ గవిరాజ
చయముతోఁ దగు విదూషకుఁడతండు
ఆంధ్రలోకమునందు యశము శాశ్వతముగా
రహిఁ గుత్తకుం గొన్న రైతతండు

గీ. పాలనము సేయుచుండుఁ గేవలమతండు
ఒక్కదైవంబు దిన్నెనె నిక్కువముగఁ;
గాని పాలించు నా రామమానవేంద్రు
సద్గుణశ్రేణి ధారుణీచక్రమెల్ల. 3

సీ. కవులకుఁ బెండ్లిండ్లు గావించి కవితకు
సవతినిఁ గూర్చు దోషంబొకండు
పండితుండే తేరఁబట్టి పరీక్షించి
సారంబుఁ బిండు దోషంబొకండు
తనవరించిన యశస్తరుణిని దేశంబు
వెడలించినట్టి కిల్బిషమొకండు

వెలగట్టరాని క్రైతలకెదో! యొకరీతి
వెలగట్టియిచ్చు కిల్బిష మొకండు

గీ. ఇట్టివొక లక్షగలవవి యెల్ల నతనిఁ
గట్టికుడుపుచునుండిన యట్టులెపుడు
నలువలంకుల యాచకుల్ బలిసిమూఁగి
పీడ సేయుచునుందురు బెట్టిదముగ. ౪

శా. సాయంప్రాతలఁ దత్సభాంగణమునన్
సత్యంబుగానిల్చి భా
షాయోషామణి వీణఁ జేతఁగొని లా
స్యం బాడుచుం బాడుచున్
హాయింగూర్చు చతండు భక్తినిడు నా
యాకాన్కలంబొంది దీ
ర్ఘాయుష్మంతుఁడవై చెలంగుమని పె
క్కాశీస్సు లిచ్చుందగన్ ౫

చ. అల కవితా సరస్వతికి
నాయలమీఁద ఝువంపు దిన్న; రా
త్రిలకుఁడు రామరాయఁడు సు
ధీమణి పూజరి; కొల్వవచ్చువా
రలకును దల్పుఁదీసి నడి
రాతిరియేని శ్రమంబునాక పూ
జలు నవరించి భారతి ప్ర
సాద మొసంగును భక్తి పెంపునన్.

క. కవియే దగ్గతి చుట్టము;
కవియే తనకార్యదర్శి; కవియే సుతుఁడున్
గవియే నెచ్చెలి; సర్వముఁ
గవియే మారామభూమికాంతునకుఁ దగన్ ౭

గీ. గట్లు లేనట్టి పేదఱికంపుఁ గడలి
నీఁదు కవులకు విశ్రాంతి నిచ్చుచుండు
ద్వీపరాజము దైవముదిన్నె; రామి
రెడ్డియాగడ్డ నేలెడు దొడ్డప్రభువు. ౮

వ. ఆమహాశయున కీగ్రంథ మంకితముగా సమర్పితము.

# గోవర్ధనాచార్య
# సప్తశతీసారము.

## ప్రస్తావనాపద్యములు.

క. మఱపట్టి కేలిఁబట్టఁగఁ
బులకించుచు బూదెఁగాలు ముక్కంటి యొడల్
వెలిమిడియయ్యె మనోజుఁడు
మొలకెత్తెనొ? నాఁగ మిగుల ముచ్చటఁగొలుపున్. ౧

ఆ. వె. వెలికిఁ గ్రక్కవలదు విసము మ్రింగుమటంచుఁ
గలఁత వడుచుఁ దాతగారు వలుకఁ
గాంచి తనదు మోవిఁ గాటుకం బ్రొద్దుట
సిగ్గుగొన్న శివుఁడు శివములిచ్చు. ౨

క. గిరిజాపదముల వ్రాలిన
గరశస్త్రివేయుఁడైన కామారి మహా
త్తరవిషమబాణు గళమునఁ
గరవాలముఁ దాల్చి శరణుఁ గన్నట్లలరున్. 3

క. చలిమల బిడ్డకు మ్రొక్కెడు
నెలతాలుపు పక్కలంపు నిటలాపాంగం
బల మరుఁడు వింటఁ దొడిగిన
బలుమొండుల మొగిలితూపువలె విలసిల్లున్. ౪

ఆ. వె. జడలు కేసరములు, చదలేఱు తేనియల్,
వలయమైన తలయె వరలుదుద్దు,

అజితవిషపు రొంపియందు జన్మించిన
హరుని మొగము దమ్మి కగుముఁ దేఁటి. ౫

క. తెలియం జాలక సంధ్యా
జలాంజలినిఁ ద్రావుచున్న స్వకర వ్యాళం
బులు, గౌరి మొగము దమిమోఱు
నెలదాలుపు విజయనవ్వ నిశ్చలతేఁగను న్. ౬

ఆ. వె. ప్రతిఫలించు హైమనవతిమోము గాంచుటఁ
గదలి చేతిపట్టు వదలి జారి
యూటలూరు చెమటఁ నటఁ గృష్ణు నిండు
చున్న హరు జలాంజలిన్నతి నెలు. ౭

క. పొలయలుకఁ గొన్న చెలియడు
గులలత్తుకసంజ కెంజిగుల రంజిల్లన్
దలఁగ్రొన్నెల, దత్తాంచన
వలయ నికష మెవని గళము వారి నుతింతున్. ౮

ఆ. వె. అతివ కాలిగోటి కంటినిండఁగ తోఁచుఁ;
దగిలి యుండెద్వ్యగుణముగ నొసర్పు;
నలరుఁ జలనుండ నేపున కెలగాఁగ;
శర్వు శిరసుపైనిఁ జాంద్రరేఖ ౯

క. సిరిచెలువ కేలమూయఁగ
గురుజ ఘనముఁ గాంచ నాభికుహరమునుండిన్
బఱతెంచి నట్లు తగు తా
మరఁబోలు ముకుందు కన్నుమను మత మిమ్మున్. ౧౦

క. హరినీలవక్షము రమా
గురుతరవక్షోజయుగళకుంకుమరసపిం
జరితమయి కౌస్తుభార్కుఁడు
పరగు నసార్కుఖనభంబువలె విలసిల్లున్. ౧౧

క. తనరుం దరుణీ ప్రతిబిం
బనమున పొంపిల్లు కౌస్తుభముగల నారా
యణు వక్షము సిరియద్దం
బునుగనుచున్ గఱచునట్లు పురుషాయితమున్. ౧౨

గీ. నవ్వటాలకు సిరికొమ్మ నాభిచక్ర
మంటుచున్నట్టి చక్రి పాదాంబుజంబు
జలజనాభున కనురూప సతిగనాపెఁ
దిద్దఁ బ్రయత్నించుచున్న రీతిగఁ దనర్చె. ౧౩

గీ. అగ్రమునయందు శ్రీవత్స మలరుచున్న
మాధవుని రోమవల్లరి మచ్చుఁగాతఁ
దాపనుడిఁగించి, యున్నాల దండమైన
నాభి జలజంపుఁజాయ చందమున మిమ్ము. ౧౪

క. పొలయుల్కు వంపఁ దలఁబడ
జలజంబులఁ బ్రియుఁడు, గౌరి జంఘాకాండం
బిలహారుని దాఁకగెలిచిన
వలరాజు జయధ్వజంబువలెఁ జెన్నారెన్. ౧౫

క. హరివోలె హరుఁడు గన్పడెఁ
సరస సమున్నాలనాభి జలజాతుండై

పురుషాయిత మొనరించెదు
గిరిరాజసుతాముఖంబు కెరలుచునుండన్ ౧౩

క. వరణస్రజంబునిడి శ్రీ
హరి తనకంఠమున మాయలాడయి తాల్పం
దరుణీవేషము, నవ్విరి
సురాసురులు; లజ్జఁబొంది చూచెనుసిరియున్ ౧౪

ఆ. వె. చిలువసెజ్జ సరకుసేయక గరుడునిఁ,
దఱిమి హారమునను దమ్మినూలి,
వెలలనూర్పు ముత్తములు బెట్టితమి రేఁగి
సిరి పొనర్చు కేళి చెలువుఁ గాంచు. ౧౫

ఆ. వె. తనకుఁ బాలనీక తెలియన్నఁ గజాన
ననకె యొసఁగుచున్న దనుచు బ్రమసి
పొల్లుచూలు తీయఁ దల్లిపయ్యెదనవ్వి
మృడుఁడు పట్టు గుబ్బ లిడుత సుఖము. ౧౬

ఆ. వె. కౌఁగిలించి బిగ్గ గారవింపం దగ్గ
చారుమూర్తి బాల చంద్రమౌళి
మదనభల్ల నిభుఁడు పదములంబడ గౌరి
హుంకరించి దఱుముచుండె నలుక. ౧౭

క. తన బింబాధరరసమును
గొన వేడుకపడి నిశాటకులు త్యజింపం
గను బీయూషంబును మో
హిని రూపముఁగొన్న హరి రహిన్ మదిఁదలఁతున్.

# గోవర్ధనాచార్య
# సప్తశతీసారము.

అవతారిక :— ఎలజవ్వనము గల ప్రపాపాలికను గాంచి యొక రసికుఁ డనుచున్నాఁడు.

గీ. ప్రాణములు చిక్కఁబట్టియుం డ్రవధిదినము
దాఁకఁ గముఁగ్రుస్సి పాంథకాంతాగణంబు
బ్రదుకనిమ్మ! పాపము! ప్రపాపాలి! వారి
మార్గరోధస్తనాగ్రముల మాటుపఱచి. ౧

అవ :—ఒకతె యొకదాని ముచ్చటను దెలుపుచున్నది.

క. నెనరుంజూప, నడంకువఁ
గనఁబఱపక, జిత్తవృత్తిఁ గసిపట్టి చరిం
పను, బతిఁ గొలువఁగ మొదలిడెఁ
జనుఁగవ మొలకెత్త నాకత సవతికిఁ దొల్తెఁ. ౨

అవ :—అపకీర్త్యాది శంకచే నాయకుఁడు డన్నుఁ బరిత్యజించునని తలఁచుచున్న నాయికకు మాతి సమాధానము నిచ్చుచున్నది.

గీ. కళలు వాడును గాక; లోకంబ దెల్లఁ
బలుకుఁగాక కళంకను; బాయుఁగాక
తన సమున్నతి; వదలఁడా తండు నిన్ను
సంతతముఁ జందురుండు భూచ్ఛాయఁబోలె. 3

అవ:—దూతి నాయకునితో నాయిక యొక్క ప్రేమాతిశయమును దెలుపుచున్నది.

గీ. సరకుసేయదు ధనము; వంశప్రతిష్ఠ
గణనసేయదు ; చీరికిం గొనదు గురుల;
నపయశంబును లెక్కింప దాయువతికిఁ
బ్రాణములకన్న హెచ్చు నీపైనివలపు. ౪

అవ:—అపరాధ మొనర్చి కపటోపన్యాసములచే సమాధాన పఱచు చున్న నాయకునితో నాయిక పలుకుచున్నది.

గీ. గ్రుచ్చుకొని నొప్పిసేయు నీకుటిలఫణితి
త్వదపరాధంబుకన్న నెంతయును నన్ను
సూదిపోటుల నొదవిన వేదనంబు
కత్తివ్రేటునఁ గలుగదుగాదె! ప్రియుఁడ! ౫

అవ:—నాయకుని పరిహాసోక్తుల కలిగిన నాయికతోఁ జెలికత్తె పలుకు చున్నది.

గీ. పరులు పలికిననేమాట వాదులాట
అదియె ప్రియునోట రాఁగ సయ్యాటసుమ్ము!
కామినీ! కట్టెలంబుట్ట ధూమమందు
రగురునంబుట్ట ధూపమండ్రదియె జనులు. ౬

అవ:—ఒకఁడొక దాని ముచ్చటను దెలుపుచున్నాఁడు.

గీ. అతివినయ వామనాంగియై యడుగుఁదీసి
కడపదాఁటియెఱుంగ దా కలికిమిన్న
కాని యాతన్వి గ్రంథసాంగత్వమెఱుఁగుఁ
బూర్ణముగ నూరివెలుపటి పూలతోఁట. ౭

అవ:— నాయిక చెలికత్తె సవతిచెలికత్తెతో ననుచున్నది.

గీ. నలఁగని విభూషణంబుల చెలువుఁగాంచి
ఫాలఁగని మొట్టమొదటం బ్రభాతమందు
సంతసించిరి సవతాండ్రు; రంతఁ బ్రియుని
శిరసులత్తుకఁ జూచి యీర్ష్యఁ గడింది. ౮

అవ:— రాత్రి శయ్యాగృహమునకుఁ బోవుటకు సిగ్గు నటించిన నాయికను చెలికత్తె ప్రొద్దుట లేపుచున్నది.

గీ. ఓసి లజ్జావతీ! లేయి నొడలుఁడస్సి
బిట్టు మరుసేఁతలకు నిద్రపట్టె లెస్స
తెరువుమా! కన్నుతామరల జంట
సుప్రభాతంబు గావుత సుదతి! నీకు. ౯

అవ:— ఒకతె యొకదాని ముచ్చటను దెలుపుచున్నది.

క. నవకేళీ రుచి మఱఁగిన
జవరా "లిన్నాళ్లు వృథగ జరిపితి లజ్జా
వివశత వంచించిరినను
వివరింపక" యనుచుఁ గినిసి బిట్టు చెలులపై. ౧౦

అవ:— నాయకునితోఁ జెలికత్తె నాయికావిరహమును దెలుపుచున్నది.

గీ. వలపుఁగొని పెల్లువలకాఁక నలుగుచువడి
పాపమా బాల యొడలు సాఁబాలుమాత్ర
మిగిలియున్నది నీకయి, మిత్తిగాంగ
వేల్పుకయి గట్లరాయని బిడ్డవోలె. ౧౧

అవ:— తన తగులముఁ గొన్న నాయకుఁ గోరుచున్న వేరొక నాయికను నాయిక పరిహసించుచున్నది.

గీ. ఏటి కెదురీఁతగాదె? యన్యేచ్ఛఁ గొన్న
జనునిఁ దనవైపు మరలించుకొను తలంపు
క్రమఫలింపదు సరిగదా! సర్వజనులుఁ
బరిహసింతురు చప్పట్లు చఱచి పెచ్చు. ౧౨

అవ:—తన యపరాధములకుఁ గినిసియున్న నాయికతో నాయకుఁడను చున్నాఁడు.

నాయకుఁడు:—

గీ. నాదు నపరాధమెల్ల విన్నావు గాన
నిలిచి నాముందు నను గాంచి నిజము చెప్పుము;

నాయిక:—

మానమును గొల్లఁ గొనఁ జాలు మాయ మొగముఁ
గలుగువాఁడవు గాకున్నఁ దెలుపనేర్తు. ౧౩

అవ:—ఒక తరుణదంపతుల ముచ్చటను దెలుపుచున్నాఁడు.

ఉ. అక్కడ రొమ్ముబంటియని
యానలిరొమ్మున కీఁదిపోవుచున్
బుక్కిటిబంటి యిచ్చటని
పోవుచు వేరొక ప్రక్కకీల్గు న
ల్దిక్కులనేఁటఁ గ్రుమ్ముచు
లేవకు తూర్పున బారెడెత్తు ప్రా
ద్దెక్కిన మాఘమాసమున
సీతరుణుల్ మునిగించి స్నానముల్. ౧౪

అవ:— నాయిక నాయకునితో ననుచున్నది.

గీ. నా చెలులు వీడిపోయి రొంటరిగనన్ను
నెంత బతిమాలుకొన్న నావంత వినక
నను బలాత్కృతిఁగవసితే వినుము ప్రతిన
నొడలు విడుతును నీపైని నొక్కతృటిని. ౧౫

అవ:— దూతి నాయకునితో ననుచున్నది.

గీ. వలపు నిలువదు నీకుఁ, జాపలము మెండు,
కైతవము హెచ్చు, మానముత్కటము, కలవు
వికృతి వేషభాషలును; మా సకియ చేతఁ
బడితి విఁకనైనఁ దిన్నఁగా నడచుకొమ్ము. ౧౬

అవ:— నాయకుఁడు పరదేశమునకుఁ బోవునపుడు నాయిక చెలికత్తె నాయకునితో ననుచున్నది.

గీ. కఠినచిత్తుఁడ! యుత్కంఠ గడలుకొనఁగ
నీరు వెడలంగ నెడలేక పాఱుచున్న
చదలివాఁక భగీరథస్మ్రపతిఁ బలె
విముఖుఁడగు నిన్ను వెంటాడు వెలఁదిచూపు. ౧౭

అవ:— ప్రణయకోపము వెలికిఁ గ్రక్కక కనఁబడు నాయికతో నాయకుఁడనుచున్నాఁడు.

గీ. నీదు శృంగారరసధార నిలిచిపోయె
నాంతరంబైన కాలుష్య మధికమగుట
గిండినింకోలె, దనివిఁ గల్గింపవైతి
వున్ముఖత్వంబునం గాంచుచున్న నాకు. ౧౮

అవ:—ఒకఁడు తన ప్రియావిలోకన సుఖమును దెలుపుచున్నాఁడు.

గీ. తెరచినుంగులనుండి వెల్వాఱుచున్న
యా చిగురుఁబోఁడిమిన్న తియ్యంపుఁజూపు
అమలినంబుగ వడిగట్టినట్టి, యమృత
ధారయుంబోలె మిగుల స్వాద్యముగనుండె. ౧౯

అవ:—అత్తగారింటికేగు నొక యువతిముచ్చటను దెలుపుచున్నాఁడు.

గీ. తల్లి యత్తింటికంపుచుఁ దనదుకూఁతు
బాటఁ దడుపుచునుండెఁ గన్నీట చేతఁ
గాని ప్రియసంగమోత్కంఠ గల్లుదాఁటఁ
గల్ల యేడ్పులఁ దనలోనఁ గలికి నవ్వె. ౨౦

అవ:—ఒక పాంథుఁ డిట్లాశించుచున్నాఁడు.

గీ. కరువుపయిఁజేర్చి కందోయి నురుల నీరు
నిర్దయుఁడవని నన్ను నిందించుచుండఁ
గమ్మనూనియ రాచి నా కలికిమిన్న
కెపుడు వేసవి నెత్తిఁదీర్చి యెలమిఁగొందు ? ౨౧

అవ:—తనకు నగలు లేవని పరితపించు నాయికకుఁ జెలికత్తె చెప్పుచున్నది.

గీ. నగల యంగములగు నంగనలకుఁ జేయుఁ
దద్దఁ దలవంపు నిను సౌందర్యరేఖ
వంచతీవలఁ బుష్పసంభారముఁ గని
నవ్వదొక్కొ వనస్పతి ? పువ్వుఁబోఁడి ! ౨౨

అవ:-నీచెలిగడుసుదిగాదనిపలుకునొకతెతో నాయిక చెలికత్తెయనుచున్నది

గీ. తలఁచు లోకంబు శీలశీతలతఁగాంచి
మనమునను మూఁడుచెలియు మెత్తనిదటంచుఁ

గాని దాని ప్రతాపంపుఁగఱకు నెఱుఁగు
తుణికమగు వక్రవృత్తిచేఁ గ్రాఁగుప్రియుఁడు. ౨౩

అవ:— ఒకఁడు తన మిత్రునితో ననుచున్నాఁడు.

సీ. బ్రదికియున్నది సగము, సాఁబాలుచచ్చె,
రాహువకుఁబోలె నాదుగాత్రంబునందుఁ
గలిసి నడిబాట యాదృచ్ఛికముగ నన్నుఁ
గలికిసిగబంతి సుధవోలెఁ గౌఁగిలింప. ౨౪

అవ:— చాలా ప్రొద్దెక్కినను బడకటింటినుండి రాకుంటివేమని యడుగు చెలికత్తెతో నాయిక యనుచున్నది.

క. ఒడలికి జడనుంగూర్చును;
నడఁగించును గస్తిఁ; జూంప్కులాఁచికొనును; నన్
విడనీఁడు పాన్పుఁ బ్రొద్దుటఁ;
బడఁతీ! నాప్రియుఁడు నిదురవలెఁబైకొనుచున్. ౨౫

అవ:— ఒకఁడొకతెతో ననుచున్నాఁడు.

మ. కరులన్ జిక్కఁడలించి యార్చికొనుటల్
గోళ్లన్ హరాయల్ కూర్పఁగాఁ
గగనున్, స్నానముసేఁత నార్ద్రనఖరే
ఖల్ వెల్లనై తోఁప, వా
తెఱయుంగన్నులు ధౌతమైకదుఁగదున్
దీపింప నీగాత్రమో
తరుణీ! నూతనమీనకేతనుని శ
స్త్రంబట్లు కన్పట్టెడిన్. ౨౬

అవ:— వేశ్యాసక్తుఁడగు నొకనితో నొకతె యనుచున్నది.

ఆ. వె. లేని దున్నయట్లు గానిపింపఁగఁ జేతు
రుల్ల మచ్ఛమైన యువకులందు
వెలవెలందిగములు, పెన్నద్దముల యందుఁ
వదనపంకజంబుపగిదిఁ బ్రియుఁడ ! ౨౭

అవ:— మొదటిలాఘవమును బిమ్మటిగౌరవము మఱఁగింపఁ జాలదని యొకఁడనుచున్నాఁడు.

క. తొలుతటి లాఘవమడఁగను
బలవత్తరమైన గౌరవము సేకుఱినన్
బలుకరె ? వామనుఁడని పె
ద్దలుం ద్రివిక్రము దశావతార కథాజ్ఞుల్. ౨౮

అవ:— ఒక తరుణదంపతులముచ్చటను దెలుపుచున్నాఁడు.

గీ. మోవిఁబై కెంపు; సీత్కారములఁ బొనర్చుఁ;
గన్నులనుమూయు; నొఁదలఁ గదలఁజేయుఁ;
దాఁకక పరస్పరంబెడం దరుణయుగము
పడయుచున్నట్టులుండెఁ జుంబనసుఖంబు. ౨౯

అవ:— ఒకఁడు తనయవస్థను వయస్యునితోఁ దెలుపు చున్నాఁడు.

క. చొరఁబడి కిటికింబడి నా
కరంబు ప్రియురాలి పడకగది వచ్చుట నా
తరుణీ పాణిస్పర్శలఁ
గరముబలసి యుఱికికొనియెఁ గ్రమ్మఱక సఖా ! 30

అవ: —ఆ నాయిక నీ యందాసక్తురాలయి యున్నదని దూతి వైద్యునితో ననుచున్నది.

గీ. సరకుసేయక జననింద సారుస మొసఁగు
నీ కరస్పర్శ కభిలాష నివ్వటిల్ల
జ్వరము రమ్మని ప్రార్థించుఁ బాన్పుపఱచి
పండుకొని పాపమా లేమపాట్లు గనుము. 31

అవ:— నాయిక యొక్క సహచరి నాయకునితో ననుచున్నది.

గీ. చెమటఁ గ్రక్కుచున్నది చెలువమోము
కలికి క్రొంగ్రొత్త కేళుల కలసి సొలసి
తొడిగి బాణంబు మోపెట్టఁ దుంటవిల్తు
విల్లు పూఁదేనియలు రాల్చువిధిఁ బ్రియుండ! 32

అవ:— ఒకానొక విరహి యనుకొనుచున్నాఁడు.

క. వెలిచప్పుడు గలది, చదురా,
ల్కలవలి, పొరుగింటి క్రొత్తకోడలు నన్నుం
గలసిన బ్రహ్మానందముఁ
దలఁతుఁ దృణప్రాయుని ఎద యథార్థముగన్. 33

అవ:— చిరవిరహార్తురాలగు నాయికతో నాయకుఁడనుచున్నాఁడు.

గీ. ఎడతెగక రాల బాష్పముల్ పడఁతి! నీదు
తెల్లఁబడి స్నిగ్ధమైనమైఁదీవ నాకు
దర్పకుని పూవుటమ్ముల దాహకోగ
మడఁచు శీతధారమైన యూద్యంబువోలె. 34

అవ:—ఈపైఱు వరిమడియే సంభోగస్థానమని యొకఁడనుచున్నాఁడు.

క. తనయందు రాలిపడఁగాఁ
గనువిందొనరించు గుంజికాఫలముల నొ
ప్పను వరిమడి తనస్వామిని
యనిశివర్తనకు గుండె లవిసిన పగిదిన్. ౩౫

అవ:—ఒకఁడొక దానియుచ్చటను దెలుపుచున్నాఁడు.

ఉ. “ఇచ్చట గుచ్చె గోళ్లు దిగ;
నిచ్చట గంట్లను జేసెఁ బంటితో;
నిచ్చటఁ గందిపోవ మెలి
యించెనిగో! యితఁ”డంచు నేస్పుచున్
గ్రచ్చఱఁ దెచ్చుకొన్నయలు
కన్ దనసిగ్గును వీటిఁబుచ్చుచున్
హెచ్చరికించుఁ దన్విపొరు
గింటి బొజుంగును భర్తముంగటన్. ౩౬

అవ:—అన్యాంగనాసక్తుఁడగు నాయకుఁడు నాయికతో “నీవు నాయం
దేల యనురాగముఁ జూప”నని పలుకఁగా నాయికయనుచున్నది.

గీ. వెలికిఁ గ్రక్కంగ నేర్చు లోపలి రసంబు
నూఁచముట్టగ వెలుపలనున్న యస్లై
వెలిచవులుగొన్న వగలాఁడి, లలితకవుల
పలుకునుడి, గాజుబుడ్డియుఁ, బరులకగునె? ౩౭

అవ:—ఒకఁడు దన్నుఁగాంచి విముఖియగు చెలితో పలుకుచున్నాఁడు.

క. విముఖతనుగొనెదవాలో
కమునన్, దాక్షిణ్యమూనఁగన మొకపూటన్

గొమరుగఁ గానీ నాతా
పముడెంతువు నీవె నీడవలె మానవతీ! ౩౮

అవ:—ఒకఁడు తన నాయికయొక్క రతి పాండిత్యమును దెలుపుచున్నాఁడు.

గీ. "ఆచరింపుము యిట్ల"ని యానతిచ్చు;
దేవురించును; దానివి దీవిఁగోరుఁ;
గసరికొను; నవ్వుఁ;గావించుఁ గల్లయేడ్పుఁ;
దరుణిరతి పాండితిఁ దలంచి తనివినొంద. ౩౯

అవ:—ప్రణయకోపము వహించిన యొక నాయికతోఁ జెలికత్తె పలుకుచున్నది.

గీ. బానిసంబోలెఁ బనిఁగొని యానయిత్తు;
వడుగు నిడెదవు లేకాంతు నొఁదలపయి;
నాత్ర పడమేలొకో? పాల యలుకఁబూని
ముగుద! త్రెంపకు నెయ్యంపు మొలకమొదలు. ౪౦

అవ:—ఒకఁడు తన ప్రియురాలి ముచ్చటను వయస్యునితో నచుచున్నాఁడు.

గీ. పడఁతి యభిమతకేళినిఁబన్ని పందె
మాడి నెత్తంబు నాతోడ నోడిపోయి
పారవేయుండి! యువల నీ పాచికలని
యలుక నెపమున వెడలించెఁ జెలులనచటు. ౪౧

అవ:—ఒకఁడొకదాని చేష్టావిశేషమును దెలుపుచున్నాఁడు.

గీ. యువతి "అస్మైవ సుస్థిరాభవ" యటన్న
ప్రాఁజదువు సన్నెకల్ త్రొక్కు పట్టున విని

పెండిలి బెడందమునిఁగియు మిండఁగాని
మొగముగని నవ్వుకొనుఁ బెడమోముసేసి. ౪౨

అవ:—పరాంగనల కడకుఁ బోవు మంటచే ఖిన్నురాలయిన నాయికను నాయకుఁ డోదార్చుచున్నాఁడు.

గీ. వచ్చు, వెనుకకుఁబోవు, గాడ్పుఱచు, గంద్ర
తనమున మరందమూనుఁ దద్దయును దేఁటి
కరణిఁ బరకాంత; తమ్మికిం దరయుఁ బోలె
మదికి నధిదేవతవు నీవె సుదతి! నాకు. ౪౩

అవ:—ఆ యువతి దర్శనముననే నేను జీవింతునని నాయకుఁడు నాయిక చెలికత్తెతో ననుచున్నాఁడు.

గీ. తాఁకునంగొన్న, త్రావఁ దద్రసముఁగొన్న
మేనిపయిఁ బూసికొనఁగొన్న నాశఁజేయు
విసపు వేఁడిమిఁ; గాని జీవింపఁ జేయు
నెదుట సిద్ధౌషధి యొకండు దృష్టిమాత్ర. ౪౪

అవ:—నాయిక చెలికత్తె నాయకునితో ననుచున్నది.

గీ. ప్రిదిలి వేనలి యూఁగులన్ విచ్చిపోవఁ
గదలి మొలనూలిగజ్జెలు గలగలమన
మఱచితే? బిట్టుమగసేఁత మఱఁగి మొఱయు
నా యువతిఁ గాము చామరియుష్ట్రినకట! ౪౫

అవ:—ఒకతె యొకనాయకుని యాసక్తిని వేరొకతెతోఁ దెలుపు చున్నది.

క. కసరుచుఁ దిట్టుచుఁ దాఁచుచు
విసుఁగుచు సిగఁబట్టుకొనుచుఁ బెనఁగఁ దమిరతిక్

రసికుం డొక్కఁడు దెలుపఁడ
హాసఁగన్ గురువన్న ధర్మమును బతిసతికిన్. ౪౬

అవ:—ప్రణయకోపముతో నిద్రించుచున్న నాయికను నాయకునకుఁ జూపి చెలికత్తె పలుకుచున్నది.

గీ. ముడిచి మోఁకాలొకండు, పైఁదొడయొకింత
యొఱగి కనఁబడఁ గ్రిందటి కుఱువుపైని
నూర్పులకు దించుకొనిపోవు నుదరమందు
స్ఫుటముగా నాభినిద్రించుఁ బువ్వుఁబోఁడి. ౪౭

అవ:—చెలికత్తె నాయకునితో నాయికాసక్తినిఁ దెలుపుచున్నది.

క. విడిఁబూడిఁ బెక్కుడి చాఁకలి
పడఁతికి నీతాల్చి విడుచు వలువలుగొని చె
ల్వాఁడ ! వలపుమిన్ను ముట్టఁగఁ
గడిందిగ ధరించు యువతి గప్పకొనుదగన్. ౪౮

అవ:—నాయకుఁడను చున్నాఁడు.

క. అలకలు సెదరఁగఁ బెనువే
నలివిరియఁగ నూర్పులకు స్తనద్వయ మెగయన్
వలువ ప్రిదుల నెసఁగేలిడి
చెలి రతి వివశతఁ బరున్న చెలువముఁ దలఁతున్. ౪౯

అవ:—నాయకుఁడు నాయికతో ననుచున్నాఁడు.

క. కలగలుపుగ నలు పెఱుపులు
వెలయఁగఁ గ్రొమ్మావి చిగురు వెలువడి పెంకన్
గొలుపు నిదె ! కనుల పండువు
వెలఁదీ ! తామేటి చిప్ప వెడలు తలవలెన్. ౫౦

అవ:—ఒకఁడొకనితో ననుచున్నాఁడు.

క. పొడవయి కుటిలాగ్రంబయి
కడువశ్యగుణంబు గలిగి కమ్మఁదనముఁ జె
న్నొదు వెలఁది చూడ్కిలాగును
గడిమిన్ నాయెడఁద మీనుగాలము కరణిన్ ౫౧

అవ.—నాయికయొక్క చెలికత్తె నాయకునితో ననుచున్నది.

గీ. చెల్లివచ్చును నీకుఁ దోఁచినదియెల్లఁ
బలుకుమోకల్లరీ! నిన్నుఁదెలియ ముకొ్క?
బ్రదుకఁగోరుచు నీదు కన్పాటుకలిమిఁ
జెలువ స్త్రీజాతి కపయశశ్చిహ్నమయ్యె. ౫౨

అవ.—నాయిక నాయకునితో ననుచున్నది.

గీ. ఎఱుఁగజాలక నీదైన కఱకుఁదనము
వదనమాధురిఁజవిఁగొంటి బ్రమసిమున్ను
తేనెఁబూసినకత్తివి; తెలిసివచ్చె
నాకు; ఛేదింపనేర్తువు నాల్కమాత్ర. ౫౩

అవ:—ఒకతె యొకనితో ననుచున్నది.

గీ. వేలుపులబాట వాహ్యాళి వెడలినట్టి
రామణీయకనిధియైన రాజుఁగాంచి
మొలకనవ్వులు దళుకొత్త మొగములందుఁ
దారకలుపిల్చుఁ గ్రేగంటిఁదమ్ముఁగవయు. ౫౪

అవ.—ఒకతె యొకహరిణ వృత్తాంతమును దెలుపుచున్నది.

గీ. చేఁతవరిపైరు మేఁతకై కౌతుకంబు
కడఁగ గోనఁ గాఁపుపడుచు ముంగటికిఁ దెచ్చు
దారి నడతెంచుచున్నట్టి తరుణు నొకని
నందినట్లుండి యందక హరిణమొండు. ౫౫

అవ.—దీనివలన నాకీకార్య మగునా? కాదా? యని విచారింపక కార్యమునకుఁగడంగు నొకని నుద్దేశించి యన్యోక్తితో నొకఁడు తెలుపుచున్నాఁడు.

గీ. కవ్వమును నిల్పి తన పాలకడవయందుఁ
గేలుఁగవనొవ్వ నొక్క గోపాలకాంత
త్రచ్చియుం దచ్చి పారిజాతంబుగనమి
దైవమును దిట్టుచున్నది తప్పమోపి. ౫౬

అవ:—ఒక నాయికను గాంచి తరుణుఁడనుచున్నాఁడు.

గీ. కప్పనిఱుచక్కనై కఞ్చుకంబు గుబ్బ
చంటి నొక్కండు తంతు సంచయముచేత
ఉంట విల్లుగ భావించి తుంటవిల్తుఁ
డాలతాంగి శరీరంబు నంటిపట్టె. ౫౭

అవ:—నాయిక కాంతుని చిత్తము రతిసమయమునఁ బరాయత్తముఁ గావింపగోరి యిట్లు నుడువుచున్నది.

క. కనుమా! ప్రియుఁడా! తరువున
వినోదముగఁ గ్రేళ్ళుఱుకు కపిప్రవరునిపైఁ
దనదగు కులాయమను భ్రాం
తినిఁ బతగంబొండు వ్రాలఁ దిరుగుచునుండెన్. ౫౮

అవ:—పొలయలుకఁగొన్న నాయికను గాంచి నాయకుఁడు కుతూహలముతో ననుచున్నాఁడు.

క. సెలవేయుఁ, జెఱకుతుంటయుఁ
బొలయలుకబిగింపు, నెత్తమును నీకను బొ
మ్మలు రసమునొల్కు మిక్కిలిఁ
గలికీ! భంగంబుఁ బొందికాదె? సతంబున్. ౧౯

అవ:—ఒకచెలికత్తెతో ననుచున్నది.

క. కలువలరాయఁడు బలె నీ
చెలువుఁడు రాఁ బెడమొగంబుఁ జేసి వెనుకలన్
నిలుచుండువు నీ వేమిటి
కలుషము సేసితివి నిడకరణిన్ దరుణీ! ౨౦

అవ:—ఒకతె యొకని నిగ్రహింపఁ బోవుచుండ వానితో నొకఁడన్యోక్తితో ననుచున్నాఁడు.

గీ. కపట కౌతుకముప్పొంగఁ గన్నుదోయిఁ
గాంచుబోయత; నమ్మి డగ్గఱకుసుమ్మీ!
సందుగాఁగొని నీను మొత్తందనమ్ము
దిరుగఁబనుఁబట్టు నీవెంట హారిణకంబు! ౨౧

అవ:—చెలికత్తె నాయికతో ననుచున్నది.

క. బొమవింటఁ జూపుతూపుల
గమిఁదొడిగి నిలంబడంగఁ గన్నులయెదుటన్
రమణీ! మగవాఁడెవ్వం
డమాంతముగఁ దూలిపడక యట్లనెయుండున్. ౨౨

అవ:— చెలికత్తె నాయికతో ననుచున్నది.

క. స్వచ్ఛేయదు వీఁ బ్రౌఢుటఁ
దరుణీ ! జందియమువోలెఁ దాల్చినముక్తా
సరముం, దెలుపకయున్నను
బురుషాయిత పాండితీ ప్రపూర్ణత తెలిసెన్. ౬౩

అవ:— చెలికత్తె విషపెట్టి నాయికను నాయకునిఁ జూపుచున్నది.

గీ. పులుఁగు ముత్తంబిగో ! మింటివలని కెగసెఁ
గనులవిందుగ సౌధశృంగంబునుండి
పెద్దగాలికిఁ దెగిపోయి బిట్టుచెదరి
పొలఁతి ! యొగసిన పూదండ పూలువోలె. ౬౪

అవ:— పికక్షుంద్రుచే రక్షింపఁ బడుచున్న యొకతెనుగాంచి యొకఁ డన్యోక్తితో ననుచున్నాఁడు.

క. మెలఁకువనొయి జరియించుచు
వలఁగొన నిమగండు తేంట్లు వారించును నీ
దళపంక్తి యోసిగేఁదఁగి !
వలపేటికి ? నీకునడవి పాల్సేయుమిఁకన్. ౬౫

అవ:— ఒకతె నాయికయొక్క రతౌత్సుక్యమును వేరొకతెతోఁ బలుకుచున్నది.

గీ. పనివడినయట్ల గదివీడి చనుచునున్న
చెలినిఁగని తెచ్చుకొన్న కట్టలుక విసరి
బొమముడి బిగించి యవతంస పుష్పమాలఁ
గలికి గాలికి దీపంబు మలఁగునట్లు. ౬౬

అవ:— దూత్యాదుల పనిలేకయే కటాక్షమాత్రముననే కార్యము నెఱ వేరునని యొకతె వేరొకతెతో ననుచున్నది.

క. కలుగుఁ బ్రతిష్ఠకుఁ గొఱయని
పొలయలుక బిగువు సడల్పఁ బోక కముఁగమున్
వలకొఁక నలఁగు తరుణులఁ
గలుపునిసృష్టార్థదూతి గతిచూపె తగన్. ౬౭

అవ:— ఈమె పతియత్యంతము జడుఁడు. కనుక నీవు భయపడవలదు. అని దూతి యొకనితోఁ బలుకుచున్నది.

గీ. కట్నముగ ధాన్యపాత్ర ముంగలనుబెట్టి
వెఱ్ఱిచూపులతోఁ గాఁపు వెజ్జుఁబలుకు
"నయ్య! నాభార్య చంటిపై నర్థచంద్ర
రేఖఁగంటి; నీవ్యాధి వర్ణింపుఁ" డంచు. ౬౮

అవ:— తన ప్రియునికడకుఁ బెక్కు రాకపోకలు సేయుచు దిరుగుచున్న యొక తరుణినిఁ గని కోపింపఁగా నాయకుఁడు తన భార్యతో ననుచున్నాఁడు.

క. చరియించుచుండుఁ బయిఁబయి
సరసునఁ గలహంసిపోలెఁ జంద్రానన! యీ
తరుణీమణి; నీవనఁ దా
మరతూఁడయి చొచ్చితివిసుమా! నామహృదిన్. ౬౯

అవ:— ఒక తరుణి రాత్రియభిసరించు నప్పటి ముచ్చటను దెలుపుచున్నాఁడు.

గీ. పడఁకుబట్టియుఁ జెమ్మటం దడిసినట్టి
తరుణ మూమికు కేల్దూసి దవ్వుబాతి

చోరుఁడు వచించె నీ కుబ్బ చన్ను గవకు
నతివ ! వేయేండ్లు వర్ధిల్ల నాశిషములు. ౨౦

అవ:—ఒకయువతి నాయకుని చేయిపట్టి లాగుచుండఁగా చెలికత్తె వానితో నన్యోక్తితో నిట్లను చున్నది.

క. తనబాహుమూలము గపడఁ
గనుగరలతనెత్తి దాఁపుగా లాగుకొనన్
నినుఁ జూతాంకురమా ! నా
యనుఁగుఁజెలి పడయు నుచ్చమగు పదమిటుపై. ౨౧

అవ:—నీహారమనుగన్న వారెల్లరును నీతో విహారమును గోరుదురని చెలికత్తె నాయికతో ననుచున్నది.

క. స్తనకలశంబులపైఁబడి
పెను జఘనముపైని వ్రాలు విరిదండఁగనన్
మనసు చలింపదె ? చెలి ! ని
మ్న నాభిదాఁటంగదారుమయ సేతువనన్. ౨౨

అవ:—ఈ హేమపుసేఁత నలసియున్నదని సఖి నాయకునితో ననుచున్నది.

గీ. క్రాలునెఱచందమామచెంగటను గనుము!
మిండఁడా! రిక్కతండంబు మొండుకొనియె
మరుఁడు మోపెట్టఁ బూవింటఁ దొరఁగుచున్న
తేనెబిందువులంబోలి తేజరిల్లు. ౨౩

అవ:—ఒకనాయిక నాయకుఁడు తడయఁగా నలుకవహించి తెల్లవారు వేళ కతఁడు తన్నుఁగలియరాఁగా నలుకవీడి ప్రభాతము కాఁబోవు చున్నదని తెలిసికొని చింతిల్లుచున్నది.

గీ. విలువ యెఱుఁగక బొత్తిగా వేళదప్పి
వచ్చు ప్రియతమునిందార్చి పాన్పుపయికి

యలుక వెడలించి కేళికిం గలిపియుంత
దూతివలె నోసి రాతిరి! తొలఁగినావె? ౨౪

అవ.—ఇది నీకటాక్ష విక్షేపచాతుర్యంబుఁ జూపుతావుగాను. ఇప్పుడు సరలగతియే యుచితమని యొకతె మఱొకతెతో ననుచున్నది.

గీ. తిన్నఁగా దారినడ తెమ్ము! తీవఁబోఁడి!
స్థానమిది కాదు నాగరాచారములకు
కొట్టరావచ్చు నీచూడ్కి కొనయుఁ గాంచి
సరగ నీవెఱ్ఱిగొల్ల పిశాచివంచు. ౨౫

అవ:—నాయకుఁడు కెమ్మోవిని బొగడుచున్నాఁడు.

క. పరదేవతలకుఁ దెలియద
హారునకు వెలిగా నిజప్రియాధర రుచి నా
సరసుఁడు తదపేక్ష సమమి
తరమని క్రోలెను విషామృతముల విషంబుల్. ౨౬

అవ:—ఒక కులట ప్రియుఁడు తనతో భోగించి పోవుచుండఁగాఁ బోకుండఁ జేయుటకై యుపశకునంబుఁ గావించె. ఆయుపశకునముఁ గాంచియే ప్రయాణోన్ముఖుఁడైన తనపతి విరమింపఁగాఁ జూచి వెలవెల పడి తన సఖితోఁ బలుకుచున్నది.

గీ. ప్రియునిఁ జననీయ కాఁపఁ గావించియుంటిఁ
దగ నమంగళశకున మద్దానిఁ గనియె
పయనమును మానివైచె నాపాడు మగఁడు
తలఁపఁ దానొండు వేరొండు తలఁచు ధాత. ౨

అవ:— చెలికత్తె నాయకునితో ననుచున్నది.

గీ. యువజనముఁ ద్రోసిపుచ్చుచు నొక్కకరినిఁ
బూసమొత్తంబునుంబోలెఁ, బువ్వుఁబోడి
యంగుళిక, మేరురత్నంబునందు భాతి
నీపయింబడి యూఁగెనో నీటుకాఁడ ! ౭౮

అవ:—ఒకపాంథుఁ డిట్లాశించు చున్నాఁడు.

క. మొగమున ముసరిన ముంగురు
లెగఁద్రోయుచు నొక్క కేల నెత్తుచుఁ జిబుకం
బొగిలాఁతి కేలఁ జెవులకు
దిగనశ్రులు కాంతునే ? సతిన్ మొగసాలన్. ౭౯

అవ:—నాయిక చెలికత్తె నాయకునితో ననుచున్నది.

క. నిలుకడ యభావ మయినం,
గలిగించినఁ దాపమెల్ల కాలము, మానె
చ్చెలి యాయువు పట్టగు నిను
వలకాఁడా ! నాసయూర్పుఁ బతెలోఁ దాల్చున్. ౮౦

అవ:—నాయకుని దూతి నాయికతో ననుచున్నది.

నాయిక.

క. చనియెద ననునొక హృదయము
చననను హృదయము మఱొండు సరసుని కడకున్.

దూతి.

జనునే? జెలువునిమది నాఁ
చినసీకిటు హృదయయుగముఁ జెలువా! తాల్పన్. ౮౧

అవ:—ఒకఁడు కాఁపుపిల్ల కలయికను మెచ్చుచున్నాఁడు.

గీ. ఆముదపుటాకు మెత్త యంద త్తమిల్లి
యూఁఘు జఘనంబు రమణీయమయి గాఁజయఁగ
రాఁపులనోడల్ చెమర్పించి కాఁపుపిల్ల
ధూళిపుటివోలె వలకాఁకఁ దోలఁగఁజేయు. ౨౨

అవ:—ఒకఁడొక ముచ్చటను దెలుపుచున్నాఁడు.

గీ. తనదు నెచ్చెలిఁబోలెఁ బాన్పునకుఁ జేర్పఁ
దానయినవోఢ; ననుఁగూడఁ దానురాదు
తన్నమాలిన ధర్మమీతరుణి దనియొ
కంనుసతిమెచ్చ దాని మిండండునవ్వె. ౨౩

అవ:—జవ్వనము నొందుచున్న యొకపిల్లనుగని యది తనకు ముందుముం
దుపయోగించు నను నొకనితో నొకఁడన్యోక్తితో ననును.

గీ. కొలఁది కాలంబు గడవంగఁ గొమరుఁ బ్రాయ
మొనసి వలపుల వెదజల్లు నిదియటంచు
మురియు మావు కాంచిగే దంగిపుప్పవోయి!
కలుకుఁ బాలదె? ముండ్లది వితియుగొలఁది. ౨౪

అవ:—పెక్కువిధముల సమాధాన పఱచినను సమాధానపడక యువతి
యలుక వహియింప నిర్విణ్ణహృదయుఁడయి నాయకుఁడు నిద్రించు
చుంటఁగాంచి యాతరుణి యిఁక నేఁజేయఁదగిన దేమని కలఁత
వడుచు వానితోఁ బలుకుచున్నది.

గీ. కపట నిద్రను వహియించి కనులుమూసి
యోయి! చెవియొగ్గి వినియు నాయూర్పు లొదలు

నేఁడియూర్పుల నన్ను నొప్పింతువేల?
శబ్దవేధిస్మరుండు పూశరములఁబలె. ౨౫

అవ:— మొదటి నొకసంపన్నుఁడగు విటునిచేఁ బాలింపఁబడుచు నన్యుల కందరాక యతఁడు విడిచిపోఁగా సర్వజన సాధారణయైన యొక వేశ్యను గుఱించి యన్యాపదేశముగాఁ గవి యనుచున్నాఁడు.

౬. తాల్చు పెనుకప్పసంబులుఁ దలధరించు
మానికంబులు నేవియుఁ గానరావు
కాళియభుజంగుఁడుత్యజించు కతన నిన్ను
యమున! యందఱ కందుఁబాటైతి విపుడు. ౨౬

అవ:—ఒకఁడు తన నాయికా ప్రసన్నతను దెలుపుచున్నాఁడు.

౭. బోఁటి నోరెత్తి రవ్వంతమాట ననక
యనుఁగు దళుకొత్తు క్రేగంటనైనఁ గనక
కాల్గఁబడు మాత్రమరులెత్తి కన్మవిల్తు
వారువముఁ బంజరమునుండి బైటఁద్రోలె. ౨౭

అవ: —విటీవిట యుగ్మముయొక్క చేష్టావిశేషమును వర్ణించుచున్నాఁడు.

౮. పరిహసించుచుఁ జప్పట్లు చఱచుకొనుచుఁ
జూడఁ దమకంబునం దమ్మఁ గోడెగాండ్రు
పయిఁబడుచు దానిత్రోవులు వడుచునొక్క
పడచుపిల్లను ముద్దాడుఁ బడుచువాఁడు. ౨౮

అవ:—అవరోధముచే దుఃఖించుచున్న నాయిక నొకతె శిక్షించుచున్నది.

క. పువ్వుఁబోఁడి! సర్వతోముఖ
నివారణ మనారతంబు నెఱయించుచు నీ
యవరోధం బరిగట్టుదు
స్రవంతులకు జహ్వానులకు స్వరసస్ఫూర్తిన్. ౭౯

అవ:—ఆ యువతి మరల నేలరాకున్నదని ప్రశ్నింపఁగా దూతి నాయకునితో ననుచున్నది.

క. చాటునఁ జరించుదాని
బైటికి లాగితివి; కాంచవచ్చునె? నిన్న
బోటియిఁక స్వప్నమందును
జేటలఁ జెఱుగంగఁజాలు సిరుల నొసఁగినన్. ౮౦

అవ:—ఒకనితో భోగించుచున్న తరుణినిఁ గనిపెట్టి యొకరసికుఁ డనుచునాఁడు.

గీ. ఎవ్వఁడో ధన్యజన్ముఁడో? యెఱుఁగరాదు!
కడుఁ బయిఁబడి చలిగాలి కఱచుచున్న
మాఘనిశయందుఁ బ్రియురాలి శ్లాఘనీయ
కాంచికాకింకిణులు గల్లుగల్లుమ్రోఁగు. ౮౧

అవ:—పార్వతీదేవి చెలికత్తె మఱొక్కతెతో ననుచున్నది.

ఆ. వె. పాము పేరువిన్నఁ బదియామడలు పాఱు
యువతి నిద్రవోవు చున్నదిపుడు
మృదుని చేతి పాఁప పడగ తలాడపై
వలపు వేఁడినేది సలుపరాదు? ౮౨

అవ:—బోగపుదానిసొత్తు బొత్తుగాఁ గూడదని యొకఁడొకనిని శిక్షించుచున్నాఁడు.

గీ. పూఁత మెఱుఁగుం బసింజినిఁ బోలియున్న
పడుచుబోగంపుఁ బిల్లల వలపులఁబడి
ముగ్ధుఁడగువాఁడు ధనముఁ గోల్పోవు టెంత
పాటిపని ? పొందుఁ బెను నవ్వుఁ బాటుఁబైని. ౯౩

అవ:—ఒకఁ నాయకునితో దార్చుటకై నాయికతో దూతి పలుకుచున్నది.

గీ. తాళఁజాలక క్రేకంటి తాఁకుడలకు
పొమ్మసిల్లె నతండు మార్గమ్మునందె
జంగదెప్పుం బ్రోగు వానివంశంబుఁ దెలిపె
రమణి ! నినుఁ జుట్టుకొన్నది బ్రహ్మహత్య. ౯౪

అవ:—అతిశ్రమపడి దానినిఁ బొందిన నీకేమిసుఖమని పలుకు నొకనితో మఱొకఁడనుచున్నాఁడు.

క. అలసిన సొలసిన నన్నుం
గలిసిన నా కలికి హాయిగలిగించును ని
ట్టలముగఁ గ్రాచెడు వేసఁగిఁ
జెలంగు చదలేటిజల్లు చెలువున నాకున్. ౯౫

అవ.—నాయక సంగమము వలన శ్రమకలుగునని యనుచున్న నాయికతో నొకతె పలుకుచున్నది.

గీ. కురులముత్తంబు తలక్రేఁగుఁ గూర్చునేని
నమృతఘటపాతమునను జావబ్బునేని
నక్కఁ బ్రియు నెక్కుదలకు బర్వొక్కు నేని
మాన్పనీరోగములయందు మందు లేదు.

అవ:— నాయకుఁడు ప్రణయకోపముఁ గొనిన నాయికతో ననుచున్నాఁడు.

గీ. మొదలఁ గటికితనంబును బూనికొలఁది
నావల ననుగ్రహింతు వియ్యానిగసంబుఁ
దరుణి! యిక్షులతా గ్రంథికరణి మచ్చ
మగును మానంపు గ్రంథియు మగువలందు. ౯౭

అవ:— రతిప్రవీణుఁడగు నొకయువకుఁ డనుచున్నాఁడు.

గీ. ఎంతమాహాత్మ్యుఁడో? కదా! యిందుధరుఁడు
తన జటాజూటమున సర్పమును బిగించి
యకట! మరుసేఁత సివమెత్తి యాడు వెలఁది
జుట్టుపట్లు చర్లాటఁ బోఁగొట్టుకొనియె. ౯౮

అవ:— నాయికను లెస్సగాఁ బ్రేమించినవాఁడెవఁడని ప్రశ్నరాఁగా నొకఁడనుచున్నాఁడు.

గీ. కాలఁదాఁచినఁ ద్రోచినం గేల, సరుల
ఖాఁదినను మొలనూలిచే మోఁదుచున్నఁ
గ్రొమ్ముడింబట్టి ముద్దాడుఁ గోడెగాఁడు
ముదితమోమెత్తు వాఱంగ మోవినణఁక. ౯౯

అవ:— శృంగార రచనకొఱకు సభ్యంగ మాచరించియున్న సామాన్య వనితతోఁ జెలికత్తె పలుకుచున్నది.

గీ. నెఱులకొనలందు జాఱంగ నీటిబొట్టు
లాస్య చంద్రకళంకమై యలరబొట్టు
క్రొత్తవలకాఁక మంటకుఁ బ్రత్తియైన
యెవని బ్రతికింపఁదలఁచితో యువతి! చెపుమ. ౧౦౦

అవ:—గోపికను గవుఁగిలించుకొన్న కృష్ణునిఁ గాంచి నవ్వునుఁ బఱు
గిడివచ్చు బాలకులతో నా గోపికాసఖి యనుచున్నది.

గీ. ఏలనవ్వంగ ? బఱుగెత్త నేల ? పిరి
వారిఁ జీరంగ నేల ? యో బాలురార !
తొలితృణావర్తు కంఠంబు మెలఁచుకొన్న
తన్నుఁజూపుచునుండె నీ పిన్నవాఁడు. ౧౦౧

అవ:—ఒకతె యొకదాని ముచ్చటను దెలుపుచున్నది.

క. పిఱికితనంబున నొదుగుచు
స్మరలజ్జా స్నేహాకలన మధురంబుగ న
త్తరుణి రతినిఁ గుతిసీజక
పరికించుం బ్రియుఁద్యజింపఁ బట్టఁగొదుకుచున్. ౧౦౨

అవ:—మూర్ఖులవలచియున్న వీరి చాతుర్యాది గుణములు కాల్పనే ?
యని యొకఁడన్యోక్తితోఁ బలుకుచున్నాఁడు.

గీ. పరగ శిశురాంశు రేఖల వంపుసొంపు
లేల ? యంద చందములేల ? లీల లేల ?
ఉల్లసిల్లుచు సయ్యవి యుల్లమందుఁ
నొక్క పశువుం దగుల్కొనియుండె వలచి. ౧౦౩

అవ.—నాయికయొక్క చెలికత్తె నాయకుని చెలికత్తెతో ననుచున్నది.

గీ. ప్రియునిఁ దన్నితి; చూడు నీ పెంకెతనము
సెల్లునో? యంచునోసి! తర్జించితంట!
నాదు నెచ్చెలి, దచ్చరణప్రహార
సుప్రసాదంబుఁ గొనఁ జాలు సుకృతిమాత్ర. ౧౦౪

అవ:—ఒకఁడు నాయికా కటాక్షమును వర్ణించుచున్నాఁడు.

గీ. దూతికల నేల వేధించుదువె ? లతాంగి !
చాలదె ? భవత్కటాక్ష లేశంబొకండు
తుంటవిల్కాఁడు దనకీర్తి మంటఁగలియు
నంచుఁ బూవింటఁ దూపు సంధించమానె. ౧౦౫

అవ—ఒకఁ డధరమును వర్ణించుచున్నాఁడు.

గీ. చంద్రకళ పందియం బొడ్డఁ జంద్రమౌళి
ద్యూతమున దాని వెలనెన్న నోపు నెవఁడు ?
ఏలనా ? శైలకన్యయు నెమరు పండె
ముగను బన్నెను గెమ్మోవి మోహరించి. ౧౦౬

అవ—నన్ను వదలుము. లేకున్నఁ దిన్నఁగునని పలుకుచున్న యొక మానినితో నాయకుఁ డనుచున్నాఁడు.

గీ. కినుక మెయిఁ గాలఁదన్నెదవనుచుఁ గొంకి
నిన్నుఁ ద్యజియింప మానినీ ! నిక్కువముగఁ
జెల్లుగాలికి నాకు తాఁకుల్లు సైఁచి
తేఁటి ప్రాలంగ నుంకించుఁ దీఁగపైని. ౧౦౭

అవ:—ఇతఁ డేల యాలసింపవలసి వచ్చెనని కోపించిన నాయికను నాయకుఁడు తమార్పణఁ గోరి ప్రసన్నురాలినిఁ గావింపఁ గాఁ జెలికత్తె దానితోఁ జెప్పుచున్నది.

గీ. ప్రియుని పయి నల్కమెయి నెక్కువెట్టియుంటి
పడఁతి! వలరాజుపూవింటివంటి భ్రుకుటిఁ
దెగినయట్రెతాఁటి తేంట్లన దిగ్గఁజారు
కజ్జలమలీమసాశ్రులఁ గట్టుకొమ్మ. ౧౦౮

అవ:-- ఒకఁడొక నాయికతో ననుచున్నాఁడు.

గీ. పరులప్రాణంబుఁ దీయుట పాఁడిగాదు
పాముపలె సుందరీ ! దవ్వుపరుగులిడుము!
నిన్ను నాడింప నచటఁ గూర్చున్నవాఁడు
పట్టుచును నాగసర మొకట్టి పాములాఁడు. ౧౦౯

అవ — ఒకఁడొకని ముచ్చటను దెలుపుచున్నాఁడు.

గీ. అచిగురుటాకుఁబోఁడి కట్టలుకఁబూని
తన్నుఁగాలను గేలను దన్ను కొలఁది
నా యువతి బిట్టుఁ జెలరేఁగఁ జేయుచుండె
నరసుఁడొక్కండు పలుపరుసంబులాడి. ౧౧౦

అవ — నీవుమా చెలిని దూషించితివన్న దూతితో నాయకుఁడనుచున్నాఁడు.

గీ. పరగనాపువ్వుఁబోఁడి నెవ్వండుదూఱు ?
మరునిచిత్తర్వునకెవండు మసినిఁబూయు?
రతనపుంబొమ్మ నెవ్వండు చిటుకఁగొట్టు ?
నరుచియుదయించు నెవనికి నమ్మృతమందు? ౧౧౧

అవ:— సంకేతమునకుఁ జని నాయికను గనక తానటకుఁ బోయివచ్చి
నట్లు జ్ఞాపనకై చూతాంకురంబును ధరించివచ్చి నాయికకుఁ
గనబడుచున్న నాయకునితో నాయిక చెలికత్తె యనుచున్నది.

గీ. అలుకఁగొని కేలఁదాల్చి చూతాంకురంబు
సంచరించు నినుంగాంచి మించుఁబోఁడి
కరమునం గత్తిఁద్రిప్పుచుఁ దిరుగుచున్న
సూనశరుఁడంచు భీతిల్లి సొమ్మసిల్లె. ౧౧౨

అవ—ఒకఁడు తన్నుఁగోలఁదులతో సరిమాడుఁగా నన్యోక్తితో నను
చున్నాఁడు.

క. తలబ్రాల్తువు పెద్దలకుం,
గొలంకులకు నిక్కపోడుచుకొందువు, సరివా
రలతోసరి వుచితజ్ఞవ !
బళా! తులా! తూఁచెదెట్లు పసిఁడియు గురిజల్? ౧౧౧

అవ—నాయికొసక్తిని మాతి నాయకునితోఁ దెలుపుచున్నది.

గీ. పల్లవిగఁగూర్చి వర్ణంబుఁబాడు; వేణు
వల్లి వాయించుఁ; బల్కించు వల్లకిపయిఁ;
జిలుక మొకరికిఁ బాఠంబుఁ జెప్పుచుండు
నీకు నామాతురంబులా నెలఁతమిన్న. ౧౧౨

అవ—దరిద్రుని వలచితివని పరిహాసించుచున్న నాయికతో వేరొక
నాయిక పలుకుచున్నది.

గీ. చెఱకుతుంటకుఁ గనుపున్నఁ గొఱతయున్నె ?
చవులు దగ్గున శబ్దదోషమునఁ బాట ?
తఱఁగునే వంపుచేతఁ జంద్రుని సొంపు ?
బీదతనమునఁ బ్రియునందమేగు నొక్కొ ? ౧౧౩

అవ—ఒకఁడు తనకు జ్యేష్ఠభార్య యొనర్చిన సత్కార విశేషముగు
దెలుపుచున్నాఁడు.

గీ. గ్రామ్యుడిఁబట్టఁ బారవశ్యమ్ము నొంది
సీత్కరించుచుఁ దెఱవమూసియును గనులు
పులకరించునవోఢచెక్కిళులఁగాంచి
కరఁగుఁబోని నాతలంగాలఁదాఁచె. ౧౧౪

అవ—ఒకతె మఱొకతెతోఁ బలుకుచున్నది.

క. తిరుగుంగొఁతగు కాంతుని
నరసిన తలఁగాంచి యంగనామణి యెడఁదం
బరితాపము గొనవలసిన
తెఱియంనును బిట్టు సమ్మదంబున కొసిరెన్. ౧౨౫

అవ—ఖండిత తన నాయకునితో నన్యాపదేశమున ననుచున్నది.

గీ. పాఁప జవరాండ్రు తనివోంద పాఱుఁద్రోలఁ
దవిఁ జరించుచుఁ దెలవాఱుతఱికి మెల్ల
వచ్చెదవు కమ్మనెత్తావి హెచ్చఁ; జాలు
ననిలుఁడా! పొమ్ము! పొమ్ము! పరాశనింప. ౧౨౬

అవ—ఒకతె యొకదాని యవస్థను దెలుపుచున్నది.

గీ. ప్రియుఁడు దేశాంతరమునకు వెడలిరామి
నలక శైవాలరాశి చిక్కులుపడంగ
నాపదంతుల మేల్బంతి చూపుజాలు
నెగడుఁగరతోయవలె సదానీరయగుచు. ౧౨౭

అవ—నాయకుఁడు నాయికతో ననుచున్నాఁడు.

గీ. తొలఁగిదువ్వల్వ కనువిందు గొలుపుచున్న
యనఁటి బోదెలఁబోలు నీపెనుదొడలను
గనుచుఁ దన్నులు దినుచు నా కనులుమూయ
దుమ్ము రాలునఁటన్న భయమ్ముఁగొనియు. ౧౨౮

అవ—ఒకఁడు తన మిత్రునితో ననుచున్నాఁడు.

గీ. ముంగురులు చిందులాడంగ మోముదమ్మిఁ,
గమ్మలూఁగాడఁ బైఁటకొంచెమ్ము జాఱ,

తోడలోరయు, వ్రాలఁ బెనుపిఱుంగులకు దస్సి
కన్నులు, హరించుమనన్ను నీ కలికినడలు. ౧౨౯

అవ — నాయిక మేని నఖక్షత కిణములఁ గాంచి శంకించు నాయకునితోఁ జెలికత్తె పలుకుచున్నది.

గీ. ఇంతి గుబ్బలఁగాంచి శంకింతు వేల?
దేశద్రిమ్మరివై నీవు తిరుగుచుండఁ
గలికి వత్తెత్తి నీకత్తిఁ గౌఁగిలింపఁ
గంట్లువడి కాచెఁ గాయలు కనుము వీని. ౧౩౦

అవ — చెలికత్తె నాయకునితోఁ జెప్పుచున్నది.

గీ. పెడమొగంబును జేసియు విఱియఁబోసి
వెంట్రుకల చిక్కుడల్చుచు వ్రేళ్లఁగ్రుచ్చి
యఱితి నడ్డంబుగాఁ ద్రిప్పి తెఱవ నిన్నుఁ
గురులసందులఁబడి కడుంగోరిచూచు. ౧౩౧

అవ — ప్రాతఃకాలమునఁ బాసిపోవుచుఁ బ్రియుఁడు ప్రియురాలితోఁ బలుకుచున్నాఁడు.

గీ. కాటుకసగంబు చెరఁగముద్దాటలందు
నెఱుపువాఱంగఁ గరముజాగరముకతనఁ
గాలునిచూడ్కిఁ బ్రొద్దుట నేలవిసర?
రతిమనోహరుఁ డర్ధనారాచమట్లు. ౧౩౨

అవ — చెలికత్తె నాయికను బొగడుచున్నది.

గీ. నిండుజాబిల్లిసొంపేఁదియుందుమచ్చ;
ముడుఁచుకొనియుండు రాతిరిపూఁటఁదమ్మి;

త్రోసిరాజని యారెంటిరోసి యోసి
సుదతి! నీముద్దు మోము మెచ్చుదురు జనులు. ౧౩౩

అవ — నాయిక తన చెలికత్తెతో ననుచున్నది.

గీ. నెమ్మొగముఁ దమ్మి వాంఛి నానిడమాత్రఁ
దగలికనుచుండియును ధైర్యమొగయఁజేసి
యుల్లమును జించి వేసెను యువకుఁ డొకఁడు
ఉమ్మగచిక్రీడి మీనయంత్రమ్ముఁబోలె. ౧౩౪

అవ — ప్రయాణసమయమున నాయకుఁడు నాయికతో ననుచున్నాఁడు

గీ. సిదుకందోయి నునులు కన్నీటిబొట్లు
కొన్నియేయైన నాపోవుచున్న బాటఁ
దగిపి వైచుచు నున్నవి తలిరుఁబోఁడి!
జాఱుచుండంగఁ గాలింక సాగునెట్లు! ౧౩౫

అవ — నాయకుఁడు తన వయస్యునితో ననుచున్నాఁడు.

గీ. ఆవలింతలఁ బైకెత్తు హస్తములకు
నలిగి మణికుండలములు చెక్కిళులకొరయ
జలకణంబుల లోచనాంజనముకరఁగ
వ్రాలుచూపులు గల దాని వదనమెంతు. ౧౩౬

అవ — నాయిక నాయకునితో ననుచున్నది.

గీ. పరలతాంగుల నిద్దంపుఁ బిఱుదుఁ దాఁపు
లెనసి క్రుస్సియు నీ యొడలింపు నింపి
సానరాఁపులం జేసి సన్నగిల్లు
మరుని బాకును బోలి నా మనసుఁ జొచ్చె. ౧౩౭

అవ — నాయకుఁడు నాయికతో ననుచున్నాఁడు.

గీ. రమణి! జ్యోత్స్నాభిసార వేషమునుబూని
విచ్చు మల్లెలు సైసేసి వేసియుంను
సొగసు తెలికల్వ పిడికల్లు సూనశస్త్రు
వాఁడి చురకత్తి నాఁజొంబడితి వెడఁద. ౧౩౮

అవ — ఒకతె యొకనితో ననుచున్నది.

గీ. లాలనల్ సేతు జడమతీ! లాఁతియువతి
సతత మేడ్పింతు ప్రల్లాలిఁ గుసుకమూర్చి
చలినెలుఁగు కౌఁగిలించు దిశావధూటిఁ
గాని నిజమణిం గన్నీరు గాఱఁజేయు. ౧౩౯

అవ — ఒకఁడనుచున్నాఁడు.

క. కలయిక యెడఁ బాటులఁగో
నెలమిని నాపుదిక్కెఁగూర్చు నెడఁబాటు కమున్
గలయిక నొకతయె; పలు రూ
పులఁ జెలి యెడఁబాటునందు ముందునటించున్. ౧౪౦

అవ — నాయకుఁడు నాయికతో ననుచున్నాఁడు.

చ. గలగల మ్రోయఁ గేలుగవ
గాజులమొత్తము నన్నుఁ ద్రోయుచున్
బలిమిని లాగనీసిగిలి
వాఁకిట కంబము కౌఁగిలించుచున్
బిలిచిన మౌనదీక్ష విర
మింపక చూచుచుఁ గల్ల నేడ్చుచున్
జలికెదు వింతసొంపు నిప
సించుచు నాగది ముంగటన్ జెలీ! ౧౪౧

అవ—నాయకుని యున్మాడ దాక్షిణ్యములను గాంచి తాను నున్మాద దాక్షిణ్యము లవలంబింపఁ గోరు నాయికకుఁ జెలికత్తె చెప్పుచున్నది.

గీ. ధరణి డంకాబజాయించి తిరుగఁగలరు
మగువ! మగవాండ్రు మదపుటేనుఁగులు వోలెఁ
దెఱవలాఁ డేన్గులట్ల మదింతు రేని
నాత్మ వంశక్షయంబుఁ జేయంగలారు. ౧౪౨

అవ—నాయిక చెలికత్తె నాయకునితో ననుచున్నది.

గీ. మరుని ములుకుల మంటలు మాడ్చుఁ జెలిని
సోఁకునో? నీకుఁ జల్లఁగా సొగసుకాఁడ!
వేవెలుఁగు వెల్గుగమి వేఁడి వెలుఁగురాతిఁ
గాల్చునట్టులఁ గాల్చునె? కలువతేని? ౧౪౩

అవ—నాయకుఁడు నాయికతో ననుచున్నాఁడు.

గీ. కమ్మతావుల వలచు నీ ఘననితంబ
మండలం బధిరోహింప మానసమునఁ
దరుణి! స్వర్గంబు బెత్తేఁడు దవ్వటంచుఁ
దలఁతు నానంద సందోహకలనసతము. ౧౪౪

అవ—నాయిక నీ విరహముచే క్షీణించియున్నదని చెలికత్తె నాయకునితో ననుచున్నది.

గీ. పాలిపోయియుఁ గ్రుస్సియుఁబడతి యొడలి
చాయమాత్రను గుర్తింపఁ జాలియుండె
బెట్టిదంబగు వలవంతఁ గొట్టుకొంచు;
వెన్నెలను హంసిపోలె నో వన్నెకాఁడ! ౧౪౫

అవ—ఏమి ? ఆమెయిప్పుడిటు పోయెనా ? యని యనుచున్న నాయకునితో నాయిక చెలికత్తె యనుచున్నది.

గీ. డెందము తగుల్పడంగ నీయందుఁజొచ్చి
యేఁగెఁబూఁబోఁడి తనమేని నీడ్చికొంచు
మేటివలఁ జిక్కఁగామీను నీటిమాత్రఁ
బాఱుసెలయేఱువోలె నోచారుమూర్తి! ౧౪౬

అవ—నిన్నువలచి యామెయేమి సుఖపడినదని చెలికత్తె నాయకునితో ననుచున్నది.

గీ. మదన శరవేగమునఁజేసి సుదతియెడఁద
కడిఁదిఁ జలియించి నిమీఁదఁబడె చెనంటి !
గాలి బిట్టూఁగుచును ముండ్లకంచెఁబడిన
జిలుఁగు దువ్వల్వ వడువునఁ జిఱిగిపోయె. ౧౪౭

అవ—చెలికత్తె నాయికతో ననుచున్నది.

గీ. సూర్యు నెన్నండుఁ గన్నెత్తి చూడఁబోవు
చాటుపడికాని తిరుగవు చాయపగిది
నింతి మేల్బంతి ! నిను రూపవంతు లిట్లు
విడువకుందురు దీనికి విఱుగుడేమి ? ౧౪౮

అవ—చెలికత్తె నాయికతో ననుచున్నది.

గీ. తరుణి ! నీదు కాలితాఁపుచేత నశోక
తరువు మొగ్గదొడగఁ దద్రసంబుఁ
గ్రోలఁ గోరదా గయాళి రాకాసి నీ
సవతి తనదు శోక శాంతికొఱకు. ౧౪౯

అవ—ఒకఁడు తన నాయికను మెచ్చుకొనుచున్నాఁడు.

గీ. పాన్పుపయి రాణివలెఁ బ్రభుత్వంబు నెఱపు;
గురువువలెఁ గామతంత్రంబు గఱపుఁ; బనులు
దాసివలెఁ దీర్చుఁ; సిరివోలెఁ దనరు నింట;
గురుల కడ మూర్తలజ్జ నాఁ దిరుగుఁ దరుణి. ౧౪౦

అవ—నాయకుఁడు రజస్వలయగు నాయికతో ననుచున్నాఁడు.

గీ. ఆశపుట్టంగ ముద్దాడ నాఁపఁజాల
కెదురు పఱతెంచు నాకు నిల్లింతదవ్వు
పరుగువాఱుచు వందక తరుణి! నీడ
కరణి నెంతేగినను గోడవఱకుఁగాదె? ౧౪౧

అవ—చెలికత్తె నాయికయొక్క విరహమును నాయకునితో నుడువుచున్నది.

గీ. సఖుఁడ! పరదేశమునకు నీచన్న మొదలు
దివసములు లెక్కవెట్టుచు దినదినంబు
గీయు సున్నంపు గీఁతల గేహభిత్తి
తెఱవ చెక్కిలివఱువునఁ దెల్లఁబాఱె. ౧౪౨

అవ—నాయిక చెలికత్తె నాయకునితో ననుచున్నది.

గీ. బాటనడచు నీపయి మిట్టిపరుచుఁ బరును
జాల వివరంబునుండి యాపడుచు చూడ్కి
కదలికలవిచ్చు సన్నసందుల నెసంగు
నాఁచు గుమినుండి బేషిస నాఁగ సఖుఁడ! ౧౪౩

దవ్వులం దున్నప్రియుఁ గాంచ దారివైపు
వెడఁగుఁ జూపులఁ గనుచు జీవితమువదలె. ౧౬౦

అ — అసమయమునరతినభిలషించు నాయకునితో నాయిక యనును.

క. ఒకమూల గురులు వాఁకిట;
నొకమూలం జిలుక మొకరి; యొకమూలఁ జెలుల్;
వకమూలఁ బిల్లలిఁకనో
పికఁబట్టుము ప్రొద్దుగ్రుంకు వేగమె ప్రియుఁడా! ౧౬౧

అ — కార్యాంతరమున నున్న సమయమునను బ్రియున కాలింగన మీయవచ్చునని చెలికత్తె నాయికకుపదేశించుచున్నది.

గీ. ఊర్పులకు నుబ్బుచున్న పయోధరముల
దధికణంబులు ముత్యాలదండగాఁగఁ
గరముఁ దచ్చుచు శిథిలాంగకములతోడఁ
గౌఁగిలించును గోపాలకాంత ప్రియుని. ౧౬౨

అ — నాయిక చెలికత్తెతో ననుచున్నది.

గీ. పాలఁతి! యుద్యోగముం గ్రుంచి మోవినంటి
రాగరసములు విలసిల్ల రమణుఁడంతఁ
దద్దమోహింపఁ జేయుచుఁ దమ్మలంబు
పగిది నన్నుఁ జేర్చెఁ బువ్వులపాన్పుపైని. ౧౬౩

అ — విరహిణి చెలికత్తెతో ననుచున్నది.

గీ. దేవరింపంగఁ బ్రియునకందింప నట్టి
వదనమద్యంబుఁ ద్రాపించి పల్లవించి
పాగడ విరహంబునందు నవ్వొగులఁ జేయుఁ
గటికివారల కెయ్యెడఁ గనికరంబు? ౧౬

అవ — చెలికత్తె నాయికతో ననుచున్నది.

గీ. చెలువుఁ డంటినమాత్రన చెమటలూరి
కాలిగోళ్ల లత్తుక కరిగిచెరిగ
వానితల్పైనిఁ దప్పమోపంగఁ దగునె?
పెనుబడాయినిఁ గొట్టుచు వెలఁదిమిన్న! ౧౬౫

అవ — లజ్జచేఁ దన తనుసౌందర్యమును గనఁబఱపక యేదియో చూచుచు నడుమ నాయకునిఁ జూచుచుండఁగా నాయకుఁడు దానితో ననుచున్నాఁడు.

గీ. కప్పువిల్తుండు గొనుచున్న గలఁతనిద్ర
గడిఁదిఁగర కౌశలంబున వెడలునీదు
చూపు కవ్వడి యంత్రంపుఁ దూపువోలె
ముగుదమేల్బంతిరో? యుచ్చిపోయెనన్నుఁ. ౧౬౬

అవ — ఒక బీదపడుచుయొక్క యవస్థను దెలుపుచున్నాఁడు.

గీ. దాదిని భరింపఁగాలేని బీదపడుచు
పాలుకొఱవడఁ దన పసిపాపకనుచు
జాలిపడిచూచుఁ; తమిరేపఁజాలఁ బ్రియుఁడు
రతికిఁ బూనకమూన కారటముఁగాంచు. ౧౬౭

అవ — నీవు నీగృహముననే జారునితో సుఖపడుచున్నావు. మా కతఁడు లభింపఁడని యొకతె యన్యోక్తితో మఱొకనితో ననుచున్నది.

గీ. పాడుగుడిసెం బరుండియుఁబడయుఁగలవు
చలివెలుంగును గ్రోలుచు సౌఖ్యములను

బీదజవ్వని ! మేము ! జాబిల్లిఁగాంచ
నోచము ముసుంగుపల్లకిన్గూలియుంట. ౧౬౮

అవ—వేశ్య చెలికత్తెతో ననుచున్నది.

గీ. దీపవర్తియుఁ గులయువతీలలామ
మలినతంబొందు వైదగ్ధ్యబలముఁజూప
సానిపిల్లకుఁ జక్కని చంద్రకళకుఁ
బొలఁతి! దోషావళియె దివ్యభూషణంబు. ౧౬౯

అవ—చెలికత్తె నాయికను మెచ్చుచున్నది.

గీ. అలఁతి చలియింపఁ గ్రాగ్గన్ను, లలఁతిరొమ్ము
బలియు, మోమున నలఁతి నవ్వులు దళిర్ప,
రోసి పూవింటి నీమేనిఁ జేసివింటి
మరుఁడు జగదేకవీరుఁడై తిరుగునింక. ౧౭

అవ—ఒకతె మఱొకతెతో ననుచున్నది.

గీ. కాళులం జిమ్మియున్న పలాలరాశిఁ
గని యలుకగేస్తు వృషభంబుఁ గట్టమోఁదఁ
గాఁపు పిల్లయు మఱఁదియు దాఁపు నిలిచి
రొయుండొరులఁ జూచుకొని నవ్వుచుండు రెడఁద. ౧౭

అవ—చెలికత్తె నాయకునితో ననుచున్నది.

క. వలపు వశంబయి పలుత్రో
వలఁ బో మది పువ్వుఁగూర్చి పరువెత్తెడు న
య్యేలదేఁటి వోలె నిచ్చలుఁ
జెలువుఁడ! నినుఁగూర్చి మాదుచెలిపరువెత్తున్. ౧౭

అవ.— ఒకదాని చెలికత్తె యొకనితో నన్యోక్తితోఁ బలుకుచున్నది.

గీ. పొగల నశ్రులు రానిమ్ము! తగులనిమ్ము
మంట; లంగంబునకు బూది యంటనిమ్ము
హైమన నిశీథములయందు నా దరిద్ర
రమణి యోకుంపఁటీ! నిన్ను రగులఁజేయు. ౧౭౩

అవ.— చెలికత్తె నాయిక కుపదేశించుచున్నది.

గీ. ధృతినిఁ బూనుము! వట్టిరాతిరినె యతఁడు
గడవఁ గానిమ్ము! తహతిహపడుచుఁ బడఁతి!
తూఱుమాతని యెడఁద లోఁతుగను జొచ్చి
దుసికిలంబాఱు వలరాజు తూపువోలె. ౧౭౪

అవ.— ఒక వైదేశికుఁ డాశించుచున్నాఁడు.

గీ. మాసిగోరొత్తు, దువ్వల్వరోసి, బిట్టు
గ్రుస్సిఁ, నగనాణెములఁ బాఱద్రోసి, మూసి
ముంగురుల మోము, నను గాంచి పొరలిపొరలి
యేడ్చు చెలిమేని మొగసాల నెపుడు కాంతు.? ౧౭౫

అవ.— ఒకఁ డొకతెకు సంకేత మెఱిఁగించుచున్నాఁడు.

గీ. నీరు దీయఁగ నిసుక తిన్నెల బయళ్లు
మెరయు నది దూదిపఱపులు పఱచినట్లు
పడఁతి! చలికారునందు; నా ప్రాంతమందుఁ
జెలువుఁ గూర్చును దట్టంపుఁ జెట్లగుంపు. ౧౭౬

అవ — నాయకుని కొఱకు నీయుత్తమామలను సమాధాన పఱపవలెనని యన్యోక్తితో నొకతె మరొకతెతో ననుచున్నది.

గీ. పరిభవింపక వృద్ధనిపరిహసించి
గొల్ల జవరాండ్రు నందునిం గొలుచుచుండ్రు
చెలియ! యీనందుని కుమారుచిత్తమంతుఁ
దుంటవిల్తుండు మొలకెత్తుచుంటఁగాంచి. ౧౭౭

అవ — ఎల్ల విధముల స్త్రీలు రక్షణీయలని యొకఁడనుచున్నాఁడు.

గీ. పడసియుస్వభావఁ, మొసఁగియు నొడలితీవ,
వామ్యముఁ బరిత్యజింప దెప్పటికిఁ దరుణి;
సతము ముక్కంటి సామేన నతికియున్న
ధరకుమారి యిందులకు నిదర్శనంబు. ౧౭౮

అవ — ఒకతె యొకనితో ననుచున్నది.

గీ. తనదు యువతిని నాగరుల్ తడవుచుంట
నింత భూలోకసుందరి యిదియయంచు
విఱ్ఱవీఁగుచుఁ దనజ్ఞాతి వితతియెదుట
నేలఁగాలూనక చరించు సాలెయొకఁడు. ౧౭౯

అవ — ఇట్టివానితోఁ జెలిమితగదని నాయిక చెలికత్తెతో ననుచున్నది.

గీ. దొంగవలెవచ్చి గదిమూలఁ దూఱినక్క
కాళ్లఁబడుచుంట యెవనికిఁ గానిపించు
సకియ! యీతుంటరట్లయ్యుఁ జాటుకొనును
మందిముందటఁ దనదైన మంచితనము. ౧౮౦

౭వ— ఒకతె యొకనివలపుఁ దెలుపుచున్నది.

గీ. బగ్గుమనియుండఁ; దీఁకఁగాఁడీఁ బాఱిపోదు;
స్నేహముసారింప; దాఱదు; నిశలనెల్ల
రత్నదీపంబు పగిది నారమణునవలపు
సంతతోజ్జ్వలమై కొల్పుసంతసంబు. ౧౮౧

౮వ— ఒకఁడు నాయికయొక్క చెలికత్తెతో ననుచున్నాఁడు.

గీ. ఎలమిఁ గ్రీడించుచున్న రేయెంతప్రొద్దు
తనియకుంటినిఁ బ్రత్యూషమునను గాంచి
వలుపయొసఁలిన యూతేమ వలుఁదకటిని
సవితృబింబంబుఁగాంచు జక్కవనుబోలి. ౧౮౨

౯వ— నాయిక నాయకుని చిత్తముఁ బరాయత్తముఁ జేయుచున్నది.

గీ. తనదు సన్నని దారమాధారముఁగొని
వ్రేంకుచున్నది యువకుఁడా! సాలెపురుగు
కరముఁ జైకెత్తిపట్టిన గాలముఁబొదఁ
గర్కటమువోలె నల్లదే! కాంచుమోయి! ౧౮౩

౧౦వ— ఇదిపల్లెటూరిపిల్లయగుటచే నాగరకశయోగ్యఁగానిదని వచించు నాయకునితో నాయికచెలికత్తె యనుచున్నది.

గీ. గ్రామసంస్థితిఁ బడసియుఁ గ్రాలు నీతి
భాతి నాగరవశాళి! యీపడుచుపిల్ల
క్షితి మృగోదర మందు వసించుమాత్రఁ
దఱఁగిపోవునె? కస్తూరి పరిమళంబు. ౧౮౪

అవ—గోరంటపూలసెజ్జయందు రతిఁదేలివచ్చిన నాయికతోఁ జెలికత్తె యనుచున్నది.

గీ. గంట్లువడె గోటినొక్కుల గబ్బిగుబ్బ
లంటుకొనె వీపునందు గోరంటపూలు
ఎడఁద నాఁటియునుచ్చిపోయినవొ? కఱకు
మరుని పూఁదూపులనఁ జెలీ! మొనసితీవు. ౧౮౫

అవ—అందఱుభార్యలయందును సమభావముంపవలయునని యొకఁడొకని కుపదేశించుచున్నాఁడు.

గీ. చూపుదువు లాఘవంబొక్క సుదతిపైని;
గౌరవముఁజూపుదు మరొక్క కాంతపైని;
విషమ భావంబుగలిగినవీవధంబు
వలెనుగాఁపురమిఁకను నుర్వహాముసఖుఁడ ! ౧౮౬

అవ—ఆకస్మికముగ నేనచ్చి యెట్లొతఁడునన్నిట్లు చేసిపోయెనని పలుకుచున్న నాయికతోఁ జెలికత్తె యనుచున్నది.

క. పని లేదు దూతి; యాజ్ఞయుఁ
బని లే; దంజలి కటాక్ష పాతంబులతోఁ
బని లేదు; కచగ్రహణమె!
కనఁగమరులమందుసాగను కాంద్రకుఁ జెలియా! ౧౮౭

అవ—మన్మథావస్థయందేమియును గోచరింపదని యొకఁ డనుచున్నాఁడు.

గీ. మరునితూపులపింజ దగ్గఱకుఁ దార్ప
వదలకయమానదీక్షను మదనకేళిఁ
దేలుచున్నను దంపతుల్ తెస్పిపోక
ప్రిదులకయమానపుంగ్రంధిపొదలునన్లె. ౧౮౮

అవ—వారవనితా సాంగత్యముఁడగదని యొకఁడనుచున్నాఁడు.

ఆ. వె. తనదునొడలిఁబలె నెతగఁ జూచుకొనుచున్న
సారమెల్ల మెల్ల సంగ్రహించి
క్రూరమతి భుజంగి కుప్పసంబుఁద్యజించు
వన్నెకానివదలు వారయువతి. ౧౮౯

అవ—చెలికత్తె నాయికతో ననుచున్నది.

గీ. చెలువ! నృత్యశ్రమంబునఁ జెమటపట్టి
తడిసిపోయిన యంగీని విడుచునీవు
తేనెఁ దడిసిన గొసెనం దీయుచున్న
మరునిపూవింటి పగిదిని మెఱయుచుంటి. ౧౯౦

అవ—మాటినాయకుని నొకర్తెతోఁ దార్చుటకిట్లుద్బోధించుచున్నది.

గీ. మాదు చెలి యొక్కకేగంట మాత్రఁ గాఁదు
చూచినది నిన్ను; మనసునం జూచెనోయి!
విముఖభావంబుఁ బూనదైవమును నీవు
వలిపె విరిదండఘ్రాలు తూపుంగఁ దలఁచి. ౧౯౧

అవ—ఏమి? ఈపెనిన్నుఁ బరిభవించెనా? యనియనుచున్న వయస్యునితో నాయకుఁడను చున్నాఁడు.

గీ. గోట ఱక్కుచుఁ, గనుఁబంటి గొనల నొక్కు,
చూఁపుచు బుజంబులంబట్టి, సైఁపరాని
కౌఁగిలింతల నలుపుచుఁ, గాంత్రు కాంతి
రమణు నపరాధముం జూపి రాగవతులు. ౧౯౨

అవ--ఒకానొకఁడు దన్నుఁగామించుటచే గర్వించుచున్న నాయికతో నొకతె యన్యోక్తితోఁ బలుకుచున్నది.

ఆ. వె. గుణముఁ జూచికాదు; కోమరుఁ బ్రాయముఁగాంచి
కాదు; చక్కఁదనముఁ గనియుఁ గాదు;
కపిల బిడ్డ వనుచుఁగదె! సౌరభేయి! నీ
గళమునందు గంటఁ గట్టినాఁడు. ౧౯౩

అవ—ఒకతెతో నొకప్పుడు గూడి మగల నది లభింపక పోవుటచే దాని నుద్దేశించి యొకఁడనుచున్నాఁడు.

గీ. చేతికంద వొకప్పుడున్; లోఁతునాటి
తోలఁగ నెదనుండి; నొప్పి సేతువుసతంబు;
గ్రుచ్చుకొని యుండె విఱిగిన పచ్చవింత
వాఁడి నారసమ్ముల్లు పూఁబోఁడి! నీవు. ౧౯౪

అవ—నాయకుఁడు వయస్యునితో ననుచున్నాఁడు.

గీ. అతి పరుషమందు రేమండి! యన్నపిలుపు;
ఉచితమేమోయి! యన్నచో; ననుచితమ్ము
నేమిరా! యన్న; దాంపత్యమిదియె; యన్య
మతివ బ్రాఁతును బసరంబు పతియుఁజుమ్ము. ౧౯౫

అవ—నాయకుఁడు నాయికతోఁ బరిహాసమాడుచున్నాఁడు.

గీ. గుప్తముగనున్న నిధిపైని గుఱుతుగాఁగఁ
దియ్యవిల్తుండు పాఁతిన తీవనాఁగ
గామినీ! నీకుచములపైని రోమవల్లి
మరులు గొలుపుచునుండె నా మానసంబు.

అవ—నాయిక చెలికత్తె నాయకునితో ననుచున్నది.

గీ. చెలువ నిన్న ఆకంటఁ జూచినదా? లేదా?
హృదయపర్యంతముహరించి; తి వ్విధముగ
జెలువుఁడా! నీకుఁజేయంగఁ జెల్లునోయి!
వ్రేలినాకింప ముంజేతి మ్రింగఁదగునె? ౧౯౭

అవ—అలంకారాది రచనలేకయుఁ బూఁదోఁటకుఁ జనుచున్న యువ
తితోఁ జెలికత్తె యనుచున్నది.

గీ. మంచిమంచినగల్ తాల్ప మనసుపడవు;
మేని సొంపున నీ కెవ్వఁబూనినావె?
తరుణబృందంబు; నస్త్రశస్త్రములవదలు
పువ్విలుతు మల్లవిద్య నాఁబువ్వఁబోఁడి! ౧౯౮

అవ— నాయిక తన చెలికత్తెతో ననుచున్నది.

క. తిరుగుచుఁ దిరుగుచు నాద
గ్గఱనాచూపులకులోఁగి కవ్వంబువగం
జెరుగుం గడవంబలె నా
సరసుండుల్లంబుఁజొచ్చి సకియా! త్రచ్చెన్. ౧౯౯

అవ—గూతి నాయకునితో ననుచున్నది.

గీ. కుంచెఁగొని వ్రాయఁగాఁ బూని గోడలపయిఁ
బెక్కు చిత్తర్వు బొమ్మ లా వెలఁది మిన్న
చిత్తమకాలమునఁ బరాయత్తమగుడు
వ్రాసియున్నది నీదు రూపములె యెల్ల. ౨౦౦

అవ—ఒకఁడు చిలుకల గుంపు నుద్దేశించి పలుకుచున్నాఁడు.

గీ. ఊఁపులూఁపంగఁ దమకంబు కాఁపుపడుచు
బాటసారిం దగుల్కొని పండియుండె
మైమఱచి మంచెఁగ్రిందట; మరలె దేల
కీరబృందంబ! కేళిహుంకృతుల కళికి. ? . ౨౦౧

అవ—నాయిక చెలికత్తె నాయకుని దూతితో ననుచున్నది.

గీ. కనులకద్దును, ముద్దాడుఁ, గౌఁగిలించుఁ;
బొగడుఁ, బ్రణమిల్లు నొడలెల్లఁ బులకరింప
మాదు నెచ్చెలి ప్రియసంగమమున కదరు
తనదు డాకేలుఁ దీవ సంతస మెసంగ. ౨౦౨

అవ—ఒకతె యొకనితో ననుచున్నది.

గీ ఓయి బాలక! యీపిల్ల యుల్లమందుఁ
జొరఁబడితి వెట్టకేలకుఁ; దిరిగి వెడల
దారియుండెన్నఁ గానక తారుచుంటి;
తమ్మి మోహారమునఁ గ్రీడితనయుఁ డట్లు. ౨౦౩

అవ—చెలికత్తె నాయకునియొద్ద భంగ్యంతరమున నాయికను బొగడు చున్నది.

గీ. రమణి నెమ్మోముఁదామర ప్రతిఫలింపఁ
గరముకురమందు గ్రహియింపఁగాఁదలంతు
వెందమునదాని, లీలారవిందమనుచు
వ్యర్థముగ భ్రాంతిపడితివె ? వన్నెకాఁడ ! ౨౦౪

అవ—అతఁడు నీకొఱకు రాఁగా స్థలములేక యాతనితో సంగమింప లేదా ? యనియడుగుచున్న చెలికత్తెతో స్థలము లేకకాదు. నాపతి నన్నావలకుఁ బోనీయకాఁపెనని నాయిక పలుకుచున్నది.

క. అమృత ప్రాయుండగునా
తమీపతి హరించు నాదుతాపము మాఁగు
ద్మము మూలఁబరున్నను; జెలి
య! మత్పతి నిశాజ్వరంబు నానన్నాఁపెన్. ౨౦౫

అవ—చెలికత్తె నాయకునితో ననుచున్నది.

గీ. నగని మెయిఁదోఁచు పులకలన్నోగులఁ, దనదు
నీడఁగాంచియుఁ బొగలు, నానెలఁత రేయిఁ
గటికి చీఁకట్ల ముండ్ల డొంకలను దాఁటి
నిన్ను వెదకుచు వచ్చుచునున్నదోయి! ౨౦౬

అవ—కాఁదమాపఁ గోరుచున్న నాయికతో నాయకుఁడనుచున్నాఁడు.

ఆ. వె. చిలుకపూఁటకాఁపు; శృంగారసంకథా
శ్రావణంబు శిక్ష ప్రతినదప్ప
గురు సమీపమందుఁ; బురుషాయితము పందె
మట్లయేని నెత్తమాడు మబల! ౨౦౭

అవ:—తనఁజూచుచున్న యువతితో ననుచున్నాఁడు.

కం. పరసమ్మోహనమునకై
తరుణీ!దయమా లివదలు త్వదపాంగక మే
త్రైఁజ నాకర్ణాహృతమగు
శరంబువలెఁ జొచ్చెమానసము వెలలదిఁకన్. ౨౦౮

అవ:—సకియ నాయకునితో ననుచున్నది.

ఆ. వె. నేలమడమ లెత్తి కాలివ్రేళుల లేచి
ప్రియముఖమ్ముఁ జూడ్కిఁ బెనఁగ నిన్నుఁ
జెలువ ముద్దుగొనుచుఁ జిబుకమానించుటఁ
దడకి వెలుఁగు పైనిఁబడకయుండె. ౨౦౯

అవ:—నాయిక చెలికత్తెతో ననుచున్నది.

గీ. ప్రొద్దుపొడువంగ బింబసీరి బొంకుచున్న
వీనికిని సిగ్గుబిడియంబు కానరాదు
చెలియ! తనమూతికంటిన నలుపుఁగనియు
లజ్జవహియింపఁ డెంతమర్లలితుఁ డితఁడు? ౨౧౦

అవ—నాయకుఁడు నాయికతో ననుచున్నాఁడు.

గీ. తరుణి! వేసంగి వేఁడికిఁ దాళలేక
శరణుఁగోరెడు చోటులఁజల్లఁదనము,
పూలతోఁటను, గాసారమూలజలముఁ,
జక్రములఁబోలు నీదుకుచద్వయంబు. ౨౧౧

అవ—సఖితననాయికావృత్తాంతమును వేరొకనాయికతో ననుచున్నది.

గీ. రమణుఁడే తేర దేశాంతరమునుండి
యెఱుకలేకయు తొలిరతి జరిగిపోయెఁ
గాని మలిరతి నలుకలుఁగలఁకలుమరిఁ
దేటికొంటునుంబ్రవర్తిల్లెఁ జెలికి. ౨౧౨

అవ — చెలికత్తె నాయకునకుత్సాహము వర్ధిల్లఁ జేయుటకై నాయికతో ననుచున్నది.

గీ. కుసుమకోమలాంగి! చెమటఁ గ్రక్కెదవేల?
కుతుకమతిశయింపరతి మొదలనె
బాణమెక్కువెట్ట వంచినవలరాజు
పువ్వువిల్లు తేనెబొట్లు వోలె. —౨౦౩

అవ — ఇతఁడు భార్యాదాసుఁడని నన్నెల్లరనుచున్నను నేను నీకు వశంవదుఁడనే యైయుంటినని యొకనాయకుఁ డనుచున్నాఁడు.

గీ. సుందరీ! నీ ముఖేందుసొంపుఁ జూపు
మొల్లరకు సిగ్గడల్చి యొక్కింతసేపు
కడకు నిల్లాలివలలోనఁ బడితినన్న
వాదు నాకుఁ బ్రతిష్ఠగాఁ బరిఢవిల్లు. —౨౦౪

అవ — తాఱ్పకత్తెయున్నను సంతాపమును హరించు మిండఁడున్నను నిర్బంధమునమున్న మాకు నణుమాత్రమును లాభము లేదని యొకతె యనుచున్నది.

గీ. ప్రియముగ శరత్త్రియామ వర్తిల్లనిమ్ము!
నిండుజాబిల్లి పండువెన్నెలల పిండుఁ
గాయఁగానిమ్ము! జగమందు; గాని 'నాస్తి'
పంజర చకోరికలకు లాభము లవంబు. —౨౦౫

అవ — ఏల నీ చెలితడసెనని యను నాయకునితోఁ జెలికత్తె యనుచున్నది.

గీ. మరులుగొనిమున్న నీకన్న నరుగుఁదెంచి
వేచియుం బెద్దకాలంబు వెడలె నీవు

దడయు; నామాటనమ్మవే నడిగిచూడు
పడఁతి మైపూఁతయుంటిన కడిమిచెట్లు. ౨౧౬

అవ—ఏమి యాలోచించు చుంటి? వను వయస్యునితో నొకఁడను చున్నాఁడు.

గీ. దుర్వాఁవజాలి, గబ్బిచన్దోయిఁ గేల
మూసి, తొడలను గటిబింబమునను గప్పి
ముడిచి పెదవులు దీపంబు ఫూత్కరించు
చెలువపైఁ బాఱియున్నది చిత్తమిపుడు. ౨౧౭

అవ—అన్యాంగనాసక్తుఁడై యటనటఁ దిరుగుచున్న తన నాయకునితో నాయిక యన్యోక్తితో ననుచున్నది.

గీ. తొలకరిఁ బరిత్యజించి యాలలితమైన
గిరినితంబంబు, నెదఁగన్న మెఱుఁగుఁబూని
జలదమా! సంచరింతువు చదలివీధి
గాలిపోఁకెనె? యేమి యీ వాలకంబు? ౨౧౮

అవ:—ఒకతె పాంథునితో ననుచున్నది.

గీ. మెఱుఁగుఁ గత్తులుగొని భయంకరములగుచుఁ
గట్టడి మొగిళ్లు యోధల కరణివీఁకఁ
జుట్టుకొనివచ్చె; నేటికిఁ జెట్టుక్రిందఁ?
బాంథుఁడా! పండుకొనుము మాపంచలోన. ౨౧౯

అవ—అన్యాంగనాసక్తుఁడగు నాయకునితో నాయిక చెలికత్తె యను చున్నది.

గీ. బలితమగు నూరులెత్తైన మొలయుఁ గలుగు
పడుచు పిల్లయొకర్తుక బాహిరముగఁ

గనఁబడక మేకపోలె నీమనసుఁ దన్ని
పాఁతికొనియుండి చొరనీదు పరయువతుల. ౨౧౯

అవ:— నాయత్త నన్నేల ప్రేమింపదని యడుగుచున్న యొక
యనభిజ్ఞ నాయకునితో నాయిక చెలికత్తె యనుచున్నది.

ఆ. వె. అలసిసొలసి కోమలాంగముల్ బిగిసళ్లఁ
దోఁటకూరకాఁడ త్రోవ ప్రాలి
యుదయవేళఁ గూర్కుచున్న కూఁతురిఁగాంచి
యత్త ప్రేమఁజూపు నల్లునందు. ౨౨౧

అవ— నాయిక చెలికత్తెతో ననుచున్నది.

గీ. వలపు నిలుపక చనుచున్న చెలువుఁగాంచి
భ్రుకుటి బిగియించి కృత్రిమ రోషమూని
జంకెచూపుల నదలించి సాఁగనీక
నవ్వుచును వాని కంఠంబుఁ గవ్వకొంటి. ౨౨౨

అవ— నాయిక ప్రియుఁడు నన్యాంగనాసక్తి నెఱిఁగి మిగులఁ బొగులుచుఁ
దనహృదయము నుద్దేశించి పలుకుచున్నది.

ఆ. వె. చిరుగుదువు మనంబ! చెలువుని దురుసుచేఁ
బరమభాగ్యమట్లు చిరుగుటయును
మరుని కేళియందు మంచంబుపైఁ గప్పు
జిలుఁగుఁబుట్టమునకుఁ బలెనె నీకు. ౨౨3

అవ— ఒకతె యొక గోపీవార్తనుఁ దెలుపుచున్నది.

గీ. వలపునం దేలిపోవు గోపాలకృష్ణు
వక్షము గగుర్చు గబ్బిగుబ్బలవహించి

యిస్సి! గోవర్ధనంబెత్తు టెంత! యనుచుఁ
జాటుగానవ్వెనొక గొల్లబోఁటిమిన్న. ౨౨౪

అవ—ప్రియునకుఁ దనపైఁ బ్రీతియున్నచో నెవ్వరు నేమియుఁ జేయ శక్తులుగారని యొకతె మఱొకతెతో ననుచున్నది.

గీ. ప్రేల్చు ప్రియవిప్రయోగాగ్ని వేగివేగి
చేష్టుడిగి పండియుండిన చెలువఁగాంచి
సహజ శత్రువులయ్యును సవతియాండ్రు
పతిబ్రతుకుఁగోరి దానిఁగాపాడుచుంద్రు. ౨౨౫

అవ—నాయిక చెలికత్తెతో ననుచున్నది.

గీ. చెలువరో! నాదుచెలువుండు చిలుకముక్కెరి
పగిది మొగమునరాగ సంపదలుచూపు;
నింపుసొంపులఁగొలుపు రెట్టింపుముదము;
ముద్దులొలికించుఁ బ్రతిపదంబున సతంబు. ౨౨౬

అవ—నీకటాక్షముచేతనే నాయకుని లోఁగొనుమని చెలికత్తె నాయికతో ననుచున్నది.

గీ. ప్రబలవృత్తి విలాసినుల్ బలిసియున్న
రమణుని యెడందఁజొరఁగ డెందమునఁ దలఁచు
పసుపుపిల్లకుఁ దనదు క్రొవ్వాఁడిచూపు
కత్తియొక్కండె సాహాయ్యకంబొనర్చు. ౧౨౭

అవ—నీవు మాచెలియలపై ప్రేమవదలి మఱొక బాలికామణిపై వలపు నిలుపుచుంటివా? యని యనుచున్న నాయికాసఖితో నాయకుఁ డనుచున్నాఁడు.

క. పొలయలుకఁగొంటఁ, దేఱుటఁ,
గళాచణత్వమునఁ, గేళికాపాండిత్యా

దులఁ, జెలినామది నాఁటిన
వలపుం గదలుచునె? యొక్క పసిపిల్లకృటిన్. ౨౨౮

అవ—ఒకదాని ముచ్చట నొకతె తెలుపుచున్నది.

గీ. పట్టి బలవంతముగ రేయిఁ బడకగదికిఁ
జెలులు గొంటంగఁ జనినట్టి కలికిపడుచు
వేకువను మందిరమునుండి వెడలుమన్న
వారి సంకేతములఁ జెవ్వొఁదూఱవినదు. ౨౨౯

అవ—చెలికత్తె నాయకునితో ననుచున్నది.

క. తొలుతటికంటెఁ గడుంగడు
వలపులు మచ్చికలు నాటపాటలు మఱియా
దలునుం గనఁబఱతువు నీ
లలనపయిఁ దెలిసె ధూర్తలక్షణమివియున్. ౨౩౦

అవ—ఒకఁడొక వృత్తాంతమును దెలుపుచున్నాఁడు.

ఆ. వె. గగురుపాటుగొన్న బిగిగబ్బి గుబ్బల
కౌఁగిళులకు నలఁగి కాఁడవోలెఁ
జెలువుపైని గౌరిపొలయుల్కఁ బూనంగఁ
బాఁపజందియంబు వాంఛసేయు. ౨౩౧

అవ—ఒకతె యొకదానిముచ్చటను దెలుపుచున్నది.

గీ. రమణుఁడరుదేర దూరదేశమునుంచి
యింతికొల్లంబున జనించె సంతసంబు
నెల్లబాంధులకన్న మున్నేఁగుదెంచెఁ
దన్నుఁగనవన్న గర్వంబు మిన్నుముట్టె. ౨౩౨

అవ—చెలికత్తె నాయికా ప్రేమమును నాయకునితోఁ దెలుపుచున్నది.

గీ. మొగముఁ జూపకున్న ముట్టకయున్నను
దాలఁ దిరుగుచున్నఁ దరుణినిన్ను
వెంటనంటివచ్చు విడువక త్వద్గుణా
కర్షణమునఁ బడవకరణిఁగదలి. ౨౩౨

అవ—ఒకతె యొకదానిముచ్చటను దెలుపుచున్నది.

ఆ. వె. దడికి వెనుకనిలిచి కడుఁదమి మిండని
నెమ్మొగమున కోసఁగుఁగొన్నమోవిఁ
బొడుపుఁ గొండ చాటుఁబడిరాత్రి సంజకెం
జాయఁ బగటికిచ్చు చందముగను. ౨౩౩

అవ—నాయిక నాయకునితో ననుచున్నది.

ఆ వె. ఎండిపోవుచున్న నిట్లన్యసతులందుఁ
గనికరంబె మిండకత్తియలకు?
గినుకఁగాద యోరసనుగాద మమతమై
నీకృశింపుఁగాంచి నిరతమేడ్తు. ౨౩౪

అవ—ఒకపాంథుఁ డిట్లాశంసించుచున్నాఁడు.

గీ. గవనికడకేవచ్చి కౌఁగిలించుచునన్ను
గబ్బిగుబ్బలలుకఁ గంప మొంద
మొగము వాల్చి నాదుభుజమందుఁ గన్నీటఁ
బడఁతివీపుఁ దడుపు భాగ్యమున్నె? ౨౩౫

అవ—మోహము రేఁగినచో భయముండదని యొకతె యొకదాని ముచ్చటను నాయికకుఁ దెలుపుచున్నది.

గీ. ధైర్యసాహసములకుఁ బ్రేతములు మెచ్చ
విడిచి మేఁతలు వీక్షింప వృకగణంబు
అతివ మృతుఁడైన తనప్రియు నాననంబుఁ
గొఱవి వెలుఁగులఁగని ముద్దుగొనుచునుండె. ౨౩౮

అవ—చెలికత్తె నాయకునితో నన్యోక్తితోఁ బలుకుచున్నది.

ఆ. వె. పొగడమొగడ నీదుపొగరెల్లఁ జూపకు
పైనిఁబడుచు; దాని తేనె యలఁతి;
నాల్కతుదను మాత్రనాకినం దదముట్టుఁ
జెడదె? పీల్చిపిప్పిఁ జేయఁ దేఁటి! ౨౩౮

అవ—ప్రియప్రీతి కొఱకు సవతాండ్రనుగూడ సమ్మానింప వలెనని యన్యోక్తితో నొకతె మఱొకతెకుపదేశించుచున్నది.

ఆ. వె. పగిలి శిరసు నేలఁబడికూలునో? ప్రియుం
డన్న భీతిమెయిఁ దదర్ధగాత్ర
మునవసించు శైలపుత్రియు మ్రోయుచు
నతని కేశదైవమయిన గంగ ౨౩౯

అవ—ఒకతె యనుచున్నది.

గీ. పాంథ యువతులలోచనవారిపూర
ముల నదీమాతృకములైన భూములందు
వారిదంబులు శక్రచాపమునఁ బద్మ
సంభవుఁడు కుండలించిన సరణిఁదోఁచు. ౨౪౦

అవ — నాయిక నాయకునితో ననుచున్నది.

ఆ. వె. మలినమైన పరుల వలువఁ జాకితలట్లు
రహినిఁ ద్రొక్కి త్రొక్కి రాత్రిఁబవలు
వదల అంకుటాండ్రు పనికిమాలెనటంచు
నందుచుందు వెపుడొ ? హాస్తములకు. ౨౮౧

అవ — ఒకతె యొకదానిముచ్చటను దెలుపుచున్నది.

గీ. పలుపడంతులతోఁడ నిచ్చలుఁ బెనంగు
చెలువు తలమీఁది లత్తుకం జెలిమికాండ్రు
కాంచి నవ్వంగ సిగ్గున వాంచిశిరసుఁ
దెలుపుఁ దనవైభవంబును జెలులకోర్త. ౨౮౨

అవ — ఒకఁడు తన ప్రియురాలి కేశములను వర్ణించుచున్నాఁడు.

క. నిగనిగని జిగులఁ దొలకిరి
మొగిలన సోగలయి పిఱుఁదుముట్టుచు వంపై
తగసొంపుఁ బెంపముంపుగ
మగువ కురులగుంపు నాదుమది నింపుఁదమిన్. ౨౮౩

అవ — ఒకదాని ముచ్చట నొకతె తెలుపుచున్నది.

క. తన బలముఁ దన ప్రతాపము
ననంతముగ నిరుగుపొరుగు లయ్యలయెదుటన్
దనముసలిమగఁడు చాటఁగ
వినిజవ్వని విటునిఁగాంచి పెడమరలినగున్. ౨౮౪

అవ:— చెలికత్తె నాయకునితో ననుచున్నది.

ఆ. వె. వలపుగలదటోయి! బహువల్లభుండగు
నిన్నుఁబోని యాతనికి రవంత

కలికి యలఁతియలుకఁ గన్బొమల్ ముడివెట్ట
సందుఁజూచి మెల్లఁ జాఁటినావు! ౨౮౫

అవ— నాయిక చెలికత్తె నాయకునితో ననుచున్నది.

ఆ. వె. పసిఁడి గుటికఁబోలెఁబడఁ ద్రోసితివిమాఁదు
చెలినివలపుటగ్గిఁ జెలువుకాఁడ!
దానినపరిశుద్ధులైనవారికనంటఁ
జాలరన్ననున్న సందియంబు? ౨౮౬

అవ—ఒకఁడు తనమిత్రునితో ననుచున్నాఁడు.

ఆ. వె. ప్రక్కకొఱఁగి నేలపయిఁబయ్యెఁటఁ బరుండి
కయితలాడకొరసి కమ్మనలఁగ
ముగుద యూర్పుమొత్తములనామనోధూళి
నెగురఁగొట్టుచుండె బిగువు సడల. ౨౮౭

అవ:—వృద్ధుఁడు స్త్రీసంగ్రహమును ధనసంగ్రహమును జేయరాదని
యొకఁడొకనితో ననుచున్నాఁడు.

ఆ. వె. అనుభవింపఁజాలఁ డభిముఖుండునుగాఁడు
కనులమాత్రఁ గాచుకొనుచునుండు
వృద్ధపతికిఁ బడుచుబెండ్లాము సిరియును
భృత్యకోటి యనుభవింపఁగాదె? ౨౮౮

అవ:—ఒక వియోగిని యూహించుచున్నది.

కం. బడలికలడఁగఁగఁ జెలువుని
యడుగులనొత్తుటకుఁ దొడలయందిడ నన్నా

తేఁడు పెనఁచితినదుపిక్క లఁ
బడఁద్రోయునె? ప్రక్కనట్టి భాగ్యంబున్నే? ౨౮౯

అవ:—అతని నేల గౌరవింపవని యనుచున్న చెలికత్తెతో నాయిక యను
చున్నది.

గీ. తగి విభూషణవృత్తికిఁ, దనవిశుద్ధ
భావము అపులఁ దేల, సువర్ణతఁగని
రాగవిస్ఫూర్తి నున్న సర్వాంబునకియు!
కాంతునకుఁ గాంచనమునకు గౌరవంబు. ౨౯౦

అవ—ఒక నిముచ్చటఁ దెలుపుచున్నాఁడు.

గీ. ఉలికిపాటున దగ్గఱకొత్తుచున్న
ముగుద బలితంపుటూరులు మోదమొసఁగఁ
గూర్కికలఁగాంచి, మేల్కాంచి, గుబ్బతిల్లు
నూర్పులను సెజ్జఁదకుమును యువకుఁడోకఁడు. ౨౯౧

అవ—ఈ పెకు నాపై వలపు తిరముగా నుండునా? యని సంశయించు
నాయకునితోఁ జెలికత్తె యనుచున్నది.

గీ. నీదు నెయ్యంపు టేటిబల్ నీటినడిమిఁ
గడిఁదిఁ దిరుగుళ్లువడుచుండెఁ బడఁతిమిన్న;
బెడిదముగఁ గానఁబడు సుడింబడిన చిన్న
పడవ వడువున వినయంబు గడకుఁద్రోచి. ౨౯౨

అవ—ఒక దంపతుల ముచ్చటను దెలుపుచున్నాఁడు.

ఆ. వె. ప్రాఁతకల్లుత్రావి పడఁతుక మత్తిల్లి
పెల్లురేఁగి తన్నుఁ బ్రల్లదములు

ప్రేలుచున్నకొలఁది ప్రియుఁడుముద్దాడును,
కౌఁగిలించు, నంటు గబ్బిచనులు. ౨౫౩

అవ—తన్నుఁగని సిగ్గిల్లి వెనుకకుఁ దిరిగిన యువతితో నాయకుఁ డను
చున్నాఁడు.

గీ. వలపుమిన్నంటఁ గౌఁగిలింపంగ బిగ్గ
ముద్దులాడంగ నేరాఁగ మోహనాంగి!
వెనుకప్రక్కకుఁ దిరిగి తా వసికిముందు
బిగుతుగల రైకముడినన్ను విప్పుమందె? ౨౫౪

అవ—రజస్వలయగు నాయిక ముచ్చట నొకఁడు చెప్పుచున్నాఁడు.

క. ననుఁదాఁకకు తాఁకకుమని
విను వెనుకకు జరుగుసిగ్గు పెనఁగొనఁ; దమకం
బున దానిఁగొనఁగ నాలిం
గనమునవాచార! యనుచుఁ గసరుచునవ్వెన్. ౨౫౫

అవ—ఒకతె నదీప్రవాహముచేఁ దన సంకేతనికుంజము నష్టముకాఁగా
నిట్లనుచున్నది.

ఆ. వె. మొగిలు నీటికల్లు తెగఁద్రావిమత్తిల్లి
విఱుగఁ గోయుచుంటి దరులచెట్ల
మూలములనుబూవుఁబొదరిండ్లఁ దటినిరో!
అంకటాంధ్ర గుండె రాయిపడఁగ. ౨౫౬

అవ—ఒకనాయిక యొక్క సామ్యమును బొందయత్నించుచున్న వేరొక
తెతో మరొకతె యన్యోక్తితో ననుచున్నది.

క. చెలియా! గోపాలశిర
స్తులసీమాలా! తలంతె తులఁగొన రాధా

లలనను? దానిపదంబుల
వలగొనఁగాఁగాదె ? నీదు పరిమళమెల్లన్. ౨౫౭

అవ—ఒకఁడు తనవయస్యునితో ననుచున్నాఁడు.

ఆ. వె. అన్యదేశమునకు నరుగు నాకు నెలంత
యెన్ని గడువునాళులన్ని ముద్దు
లన్ని కౌఁగిలింత లందించి యిఁకనన్ని
రతులొనర్పరామి రాత్రిఁదూతె. ౨౫౮

అవ—నాయకుఁడు నాయికతో ననుచున్నాఁడు.

గీ. ఏలకస్తూరి ? కుంకుమంబేల ? గంధ
మేల ? పూమాలలేల ? నీకిఁగురుఁబోఁడి!
సాజమగు మేనివలపుల జనులనెల్ల
మంపు గొనఁజేసి వెఱ్ఱిఁబుట్టింపలేవె ? ౨౫౯

అవ—వసంతకాలము కామోద్దీపకమగుటచే నూఱకుంట శక్యముగాదని
నాయిక దూతితో ననుచున్నది.

క. చెలువగు నీయామనిఁ బు
వ్విలుతుని క్రొవ్వాఁడి తూపు విధమున నదె య
చ్చెలువుండు చొచ్చినామది
జిలజిల నొగిలించుమందు సెప్పుము సకియా! ౨౬౦

అవ—నాయకుఁడునాయికతోఁబలుకుచున్నాఁడు.

క. తరుణీ! నిరంతరంబుగ
శరంబులన్నింటినాదు స్వాంతంబున న
మ్మరుఁడొగినాఁటెను; నీహృది
నణువగుచనుగుండ్లుపాతియుండుఁదలంపక. ౨౬౧

అవ — పరాంగనాసక్తుఁడై స్వజనముచేఁ బరిత్యజింపఁబడిన యొకనితో నొకఁ డన్యోక్తితో ననుచున్నాఁడు.

క. మునిఁగితివి నర్మదా రస
మున దానితరంగ నయనములలోఁబడి ని
న్ననయము భ్రష్టనియందురు
జనములు; భ్రంశమును నీకు శ్లాఘ్యమె శాఖి! ౨౬౨

అవ — ప్రియురాలి చేయివట్టఁగ నే వడఁకుపట్టిన ప్రియునితో వయస్యుఁ డనుచున్నాఁడు.

సీ. మేనక సముల్లసిల్లెను; స్మితమొనర్చె
హరియుఁ; బెడమోముఁ జేసెను గిరివరుండు
పరిణయంబునఁ బార్వతీ పాణిపల్ల
వంబుఁగొను నీశుహస్తకంపంబుఁ గాంచి. ౨౬౩

అవ -- ఒకపాంథుఁ డిట్లాశించుచున్నాఁడు.

ఆ. వె. కల్లువలపుఁజిలుకఁ, గఱఁగ బొట్టుచెమర్చి,
పలుకు తొట్రువడఁగఁ, గలికికన్ను
లెఱుపు మించిమీరుగ, నే నెన్నఁడా చెలి
మోము ముద్దులాడి మోవిఁగొందు. ౨౬౪

అవ:— నాయకు నేల లక్ష్యపెట్టకుంటివని యడుగుచున్న చెలికత్తెతో నాయిక యనుచున్నది.

సీ. అహరహముఁ బూర్ణమైన స్నేహమునముంచి
యుదిరిపువ్వులఁ బూజించుచుంటిఁగాని;
సకియ దుష్టగ్రహంబైన శనియుఁబోలెఁ
బ్రియమొనర్పక ప్రియుఁడు వక్రించియుండె. ౨౬౫

అవ:—నీవేల మానమువిడిచితివనిన చెలికత్తెతో నాయిక యనుచున్నది.

ఆ. వె. అలుకఁబూని సెజ్జకరుగని ననుఁగాంచి
నేలనున్న నాదు నీడవ్రాలి
కౌఁగిలించి యొడలు గఱుపాఱినా చెల్వుఁ
డలుకకలఁక లెల్లఁ దొలఁగఁద్రోచె. ౨౬౬

అవ—ఒకఁడు తనమిత్రునితో ననుచున్నాఁడు.

గీ. నిముస మెడఁబాయ జీవముల్ నిలువవింక
నని తలంతుఁ; బువ్విల్తు కయ్యమునయందుఁ
బగతుఁడట్లు చరింతును; బడలినపుడు
బానిసగఁ గొల్తుఁ జెలిఁ; గాని పడయఁదృప్తి. ౨౬౭

అవ—చెలికత్తె నాయకునితో ననుచున్నది.

గీ. వెంటఁబడి నీవు బతిమాలుచుంటఁగాంచి
కొమ్మ బిరుసెక్కె కొమ్మెక్కె కూరుచుండె
వదలిపోకుము! కొంతసేపటకు నదియె
దూపగొని బిట్టునీపైకి దూఁకఁ గలదు. ౨౬౮

అవ—ఇతర సంతాపముకన్న మదనసంతాపమే తీవ్రతరమని యొకఁ
డొకతెతో ననుచున్నాడు.

గీ. విరిసురంటిని మూలకు విసరి, కలప
మలఁదకయు, నంటఁగాల్చు పువ్వీఁటుతు సెగకు
సరకుసేయక మిట్టవేసంగి సెగయు,
నాల్మగలు కౌఁగిలింత్రు మధ్యాహ్నమందు. ౨౬౮

అవ:—వీణావాదనముచేయుచున్న నాయికతో నాయకుఁడనుచున్నాఁడు

క. వలరాజువింటి త్రాఁటను
బలె నీవీణాలతంత్రవర్తిలు నాదం
బులు వినఁబాంధుల జీవం
బులు నిలుచునె? యెగిరిపోక పూవుంబోఁడీ! ౧౬౯

అవ:—నాయకుఁడు తన వయస్యునితో ననుచున్నాఁడు.

గీ. కలిసికొని బాటదాఁపంగ మొలకనవ్వు
మోము వ్రాల్చితి మిర్వురమును రవంత;
ఉలికిపడితిని; నదియుబొమ్మలను ముడిఁచె;
నంత సిగ్గిల్లితి; బడంతివంతఁగూరె. ౧౭౦

అవ:—దూతి నాయికను శిక్షించుచున్నది.

గీ. నిండుచీఁకట్లఁదాలిచి నీలిచీరఁ
గస్తురినలందుకొనియున్న కాంతుకోడిని
నాటలాడుము! నెచ్చెలీ! యమునను న్న
నల్లకలువను దేఁటి చందమునఁ జొచ్చి. ౧౭౧

అవ—చెలికత్తె పాంథునితో ననుచున్నది.

గీ. నమ్మ! మా చెలి దృష్టిమార్గమునందుఁ
బడియుఁ దప్పించుకొంట కెవ్వానితరంబు?
పాంథుఁడా! విషమావస్థఁ బడితివిపుడు
ఇదిమరుని 'ఘుట్టకుటి' యని యెఱుఁగవేమొ? ౧౭౨

అవ—చెలికత్తె నాయకునితో ననుచున్నది.

క. అనుఁగుం బ్రియుండొనర్చిన
పని యప్రియమైన నైఁపఁబడు సుప్రియము

ట్లనయంబుఁ, బుత్రసంభవ
మునఁ గ్రుస్సిన జవ్వనంబు పొగిలింపదొకో. ౨౭౩

అవ:— నాయకుఁడు నాయికాసఖితో ననుచున్నాఁడు.

కం. పొలయుటకుఁ దేఱినంతన
చెలువలసిగబంతి నాదుచిత్తంబునకుం
గలిగించుఁ దాపమిబ్బడి
జ్వాలనంబునఁ దప్తమైన స్వర్ణలతవలెన్. ౨౭౪

అవ:— నాయకునియందలి నాయికాప్రేమాతిశయమును దూతి చెలుపు చున్నది.

ఆ. వె. కొంగుఁబట్టిలాగు కోడెగాండ్రను ముండ్ల
పొదలఁ బోలెముగుద వదలుచుకొని
మలఁగుచుండె నీవెనుగవాఁడవని యెంచి
వనమునందువలెనె పత్తనమున. ౨౭౫

అవ— దూతి నాయికతో ననుచున్నది.

గీ. అపయశంబును నీకు సద్యశము; లజ్జ
యంతరాయంబు; మానం బనర్థకంబు
లాఘవంబు గుణజ్ఞత, లలన ! జన్మ
ధన్యమగుఁగాదె ? తాదృశతరుణుఁగవయ. ౨౭౬

అవ— నాయకుఁడు తన వయస్యునితో ననుచున్నాఁడు.

గీ. దేశయాత్రకుఁ జనఁ బ్రయత్నించుచున్నఁ
చెలుపఁగోరదు కాలావధిని వెలంది
దాఁబ త్రెంపు మూటలుం దానకట్టు
దీనికథ తల్లక్రిందుగాఁ గానిపించు. ౨౭౬

అవ — నాయకుఁడు నాయికతో ననుచున్నాఁడు.

క. తరుణీ! యీర్ష్యాపరులై
పరస్పరముఁ దరుణకోటి వైరముఁ గొనఁజ
క్రరుచిరమగు నిజఘనము
కరంబుఁ గలవఱచు గ్రామకళ్లము వోలెన్. ౧౭౭

అవ — నాయకుఁడు తన సఖునితో ననుచున్నాఁడు.

ఆ. వె. ఎవతె నీసు సిగకు నిప్పువ్వులంజుట్టెఁ
బొమ్మ! ధూర్త! దాని పొంతకనుచుఁ
దనదు కాల నాదు తెలఁదన్ను బహుమాన
గర్వితను నెలంతుకను దలంతు. ౧౭౮

అవ — ఒకఁడొకనితో ననుచున్నాఁడు.

సీ. తనపతి కెఱుంగనీక జవ్వనము దాఁచి,
చూపి ముగ్ధస్వభావంబుఁ జుట్టములకు,
గురులకడ నార్జవంబుఁ గన్పఱచి, కాఁపు
కన్నె మిండలసానియై వన్నెకెక్కె. ౧౭౯

అవ — ఒకతె మఱొకతెతో ననుచున్నది.

ఆ. వె. గురులు, మిత్రవరులు, వరలువివేకంబుఁ,
బరులహాస్యములును, బ్రాకటముగ
వంపఁ జాలరైరి పడఁతి! యువ్వని వాని
వంచినావు నీవు ప్రజ్ఞ యేమొ? ౧౮౦

అవ — ఒకతె యొకనితో ననుచున్నది.

ఆ. వె. పువ్వువిల్తుకయ్యమున జవ్వనిపరుంచు
నలసి సొలసి యెవనియంకమందు

నలరువింటి వాని యలెత్రాటివడువున
వాఁడె ఘనుఁడు; వాఁడె భాగ్యశాలి. ౨౮౧

అవ — ఒకఁ డొకదాని ముచ్చటను దెలుపుచున్నాఁడు.

ఆ. వె. కుతుకమతిని బెంచుకొనుచున్న సెనగచేన్
పూఁతవట్టి యెదుగు మొదలుగాఁగ
నా దినంబుదొట్టి యలకాఁపు కన్నెకు
పచ్చకోఁకగట్టు ముచ్చటయ్యె. ౨౮౨

అవ — చెలికత్తె నాయికతో ననుచున్నది.

గీ. రమణి! యమునాతరంగజాలముల నిను
కలువకన్నుల ప్రతిబింబములు వెలుంగఁ
గలువలంగోతు; వవ్వెట్లు కానిపించు?
జుమ్మనుచుఁ దేఁటి వానిపై సురుగకున్న. ౨౮౩

అవ — ఈనాయకుఁడు నిన్ను భోగింపక విడువఁడని యొకతె నాయికతో ననుచున్నది.

గీ. అలఁతి సిగ్గులు మొలకనవ్వులును ముసర
మోముఁదమ్మిని గజిబిజిం బొందె దేల
గబ్బిచనులును జఘనచక్రమును గప్పు?
నూడ్పకయు నిమువల్వ యీగాఁడ్పుచనదు. ౨౮౪

అవ — ఎచ్చట నెవ్వఁడు నిన్ను గాంచెనో! వాఁడచ్చట నే యిప్పటికి నున్నాఁడని యన్యాపదేశముగా దూతి నాయికతో ననుచున్నది.

క. ఏకడయం దేచెట్టున
నేకొమ్మను గూరుచుండి యెల్లిత్తి మెడ౯

శ్రీకర సుధాంశులేఖ వి
లోకించెఁ జకోరమట్టులు నిశంగడపెన్ ౨౮౫

అవ— నాయకుని గుణోత్కర్షమువలన నాయికకు నుత్కర్షము సంభవించునని యొకతె మఱొకతెతో ననుచున్నది.

క. హరిఁగూర్చు వచ్చు ముచ్చట
వరుసందదనంత దివ్యవార్తలఁ రాఁద
చ్చిరమును బూజించెడు నిజ
చరణముఁగని రాధమానసంబున మురిసెన్. ౨౮౬

అవ:— నాయికా నాయకులెల్లపుడు రతిక్రీడలఁ దేలు గృహమే గృహమని యొకతె యనుచున్నది.

క. వలరాచ కయ్యమునఁ గ
ట్టలుకఁ జెలులు జుట్టుపట్టి యన్యోన్యము ని
చ్చలుఁ బెనఁగు పాడుకొంపయు
విలసత్సౌధంబులాఁతి విపరీతమగున్. ౨౮౭

అవ:— నాయిక వైద్యునితో ననుచున్నది.

ఆ. వె. సొగసుకాఁడ! నీదు మొగముఁ గాంచఁగనె
మాటుమణఁగె వ్యాధి, మందికేల?
అవలకేఁగ మరల నరుదేఁజునయ్యది;
కూరుచుండుమిచటఁ గొంతసేపు. ౨౮౮

అవ:— నాయిక యొకతెతో ననుచున్నది.

గీ. చెలువు వంకకుఁ బఱచునన్ జెలులపిందు
వారధియుఁబోలె నాపంగ, వాంచితలను

నిలువనతఁ, డుబ్బితిల్లెను వలపువెల్లి
క్రిందికిం బాఱు వాఁకకు రీతినాకు. ౨౮౯

అవ:— నాయిక వైద్యునితో ననుచున్నది.

క. ఇలఁగోఁగి 'మహారాజ' ను
పలుకు యథార్థంబటంచు భావింతును స
ల్లలితుండవయిన యో నె
చ్చెలికాఁడా ! నీవు పాన్పు చెంతకు రాఁగన్. ౨౯౦

అవ:— అందకత్తెయగు నొకబిచ్చకత్తెనుగాంచి యొకఁడను చున్నాఁడు.

గీ. ఊరుపేరుల వేమి ? బంగారుబొమ్మ !
ఇంతచక్కఁదనంబు నీకెట్లువచ్చె?
బిచ్చమెత్తెడుగతి యేలవచ్చెనీకు ?
రాణివయి యేలవలసిన వ్రాఁతదప్పి. ౨౯౧

అవ:— చెలికత్తె నాయికతో ననుచున్నది.

క. తనయభిమానము లజ్జను
దనవెంకెతనంబు వదలి తరుణీమణి యా
తని చేతికీలుబొమ్మయి
యనవరతంబాడుచున్నదఁట ! చెలి ! వింటే? ౨౯౨

అవ:— చెలికత్తె నాయికతో ననుచున్నది.

క. తరుణీ! యీనిశిసంజా
తరాగ సంపదలుగలుగు తరుణుఁడు నీ సుం
దరవదనముఁ బ్రేమ్మామివిచి
గురుమంగళ కలశమట్లు గొనిముద్దాడున్. ౨౯౩

29256
10-9-87

అవ—పాలయాలుకఁగొన్న నాయికతోఁ జెలికత్తెయనుచున్నది.

ఆ. వె. సకియ! రసవతులగు జవరాండ్ర పాలయు
నాతికర్కశంబు నాతిచిరము
జగతిఁ గోమలంబు క్షణికకల్పంబునై
పరిఘవిల్లుఁగాదె వానరాయి.

UNIVERSITY OF HYDERABAD LIBRARY

అవ——ఇంత క్లేశము గలిగించుచున్న యాప్రియునిపై నీకింత యపేక్ష యేల ? యని యనుచున్న చెలికత్తెతోఁ నాయికయనుచున్నది.

క. నయనమనోహరుఁడగు నా
ప్రియుండు కలిగింప స్వప్నవిధముగ సకియా!
అవియెడ్పులైన దుది మృ
త్యువమైనను మంగళముగ నూహింతుమదిన్. ౨౯౫

అవ—ఎవరికిని, దెలియరానట్లీతఁడు దీనితో రతి నొనర్చెనని యొకతె యన్యోక్తితో మరొకతెతో ననుచున్నది.

క. మొగమున, కొడలికిఁ, గాళ్ళకు,
దగఁ జెక్కులకుఁ, బరాగతతిఁ దాఁకని రీ
తిగ గండుతేఁటి యల్లదె!
తెగఁద్రావెను దమ్మి పువ్వుఁదేనియ లెల్లన్. ౨౯౬

అవ—బహ్వంగనాలంపటుఁడగు నాయకుని యొక్క నాయికతో "నీ నాయకునితో నీ విట్లు చెప్పుము" అని చెలికత్తె చెప్పుచున్నది.

గీ. గొల్లజవరాండ్ర డెందముల్ కొల్లఁగొంచు
నహరహము సంచరించెడు హరిని రాధ
ఎఱుఁగనట్లుగఁ బ్రశ్నించె గిరికుమారిఁ
దాల్చి సామెనహరుఁ డెట్లు తనిసెననుచు. ౨౯౭

అవ — సాపత్న్యము స్త్రీలకు దుస్సహమని యొకతె యనుచున్నది.

క. సిరి నిట్టూరుపుటగ్గికి
మఱఁగఁగఁ బాల్కడలిపాలు మధురంబుగఁ ద
త్పరిసరవాసులు మీఁగడ
తరఁగలు మెసవుదురు రాధఁ దలఁచుచు నెలమిన్.

అవ — ఒకఁడొకనితో ననుచున్నాఁడు.

ఆ. వె. చెలులు పడకటింటి వెలుపట నిలువంగ
నడుగులందు వ్రాలినట్టి నన్ను
సుదతి పువ్వుసరఁటి సోరణంబుననుంచి
గ్రుచ్చియెత్తి కౌఁగిలిచ్చె నాకు. ౨౯౯

అవ — ఎవ్వరెఱుఁగనట్లితఁడీమెను భోగించెనని యొకతె మఱొకతెతోఁ బలుకుచున్నది.

క. చెరఁగదు తిలకము, నలఁగదు
విరిఁబోఁడి యొడలును, గానిపింపదు బింబా
ధరమునఁ బల్లొత్తెం; తటి
ధురీణుఁడో? నీటఁ జొఱక తొగపూఁ గోసెన్. 300

అవ — దూతి నాయకునితో ననుచున్నది.

గీ. కొమ్మ నెమ్మొగమ్ముఁ దమ్మిపై ముంగురుల్
మూఁగి కన్నుఁగవను మూసె సఖుఁడ!
అశ్రుబిందువితతి యలరారు నలకల
ముత్తియములఁ బోలి పోయి కనుము! 301

అవ—చెలికత్తె నాయకునితో ననుచున్నది.

ఆ. వె. పగటనణఁగి మణఁగి వర్తిల్లుఁగాని యీ
పిల్ల చిద్విలాస మెల్లరాత్రి;
పగటిఘాట నడఁగి ప్రజ్వరిల్లును రేల
క్షితినిఁ గొన్నిమందుచెట్లు సఖుఁడ! 302

అవ—చెలికత్తె నాయకునితో ననుచున్నది.

గీ. మగువ యభిమానవతి యేమాట మానమూని
చెలుల బోధలు పెడచెవిం జేర్చుఁగాని
పడుకటింటికిఁ బూఁబోన్పుపయికిఁ జనుడు
పనివడక ప్రార్థనము వచ్చి పడును బైకి. 303

అవ—పరాంగనాసక్తుఁడై స్వకాంతానాసక్తుఁడై యున్న నాయకునితో నొకతె యనుచున్నది.

గీ. పువ్వువిల్తుని కజుకుతూపులకు వెఱచి
నిను శరణుఁగోరి మననూరి నెలఁతలెల్లఁ
జాయువలె వెంటనంటు నీసతిఁ బిశాచి
యని తలంచితె? పఱతువు గనక దాని. 304

అవ—పరాక్రమశాలి యగు నాయకునియెడ నాయిక యత్యంతాసక్తురాలయి యుండునని యొకతె యనుచున్నది.

క. చెలువుని నానావ్రణకిణ
ములు సొంపిలుచున్న వక్షమున మఱియుఁ జొడల్
పులకింప నిందరయుఁ దన
లలనయు శయనింత్రు సౌఖ్యలాలసులగుచున్. 305

అవ:— చెలికత్తె నాయికతో ననుచున్నది.

గీ. అసమశరసంగరంబునం దతిశయిల్లి
గెలిచి గాంగేయదీప్తినిఁ గెరలుచున్న
తావకాంగంబు పురుషాయితంబునందుఁ
గలికిరో? క్రాలుచుండుశిఖండిలీల. ౩౧౪

అవ— చౌర్యరత మింపుగాదని వాదించునతనితో నొకఁడనుచున్నాఁడు.

ఆ. వె. తడికసందునుండి తమినిచ్చు పూఁబోఁడి
యధరబింబమాను నట్టి నన్ను
వేయికనులవేల్పు వేడుకపడిచూచు
నమృతరసముఁ గ్రోలు చవలఁబెట్టి. ౩౧౫

అవ— చెలికత్తె తననాయికనుగూర్చి మరొకనితో ననుచున్నది.

ఆ. వె. మద్యమునకుఁగూర్పు మాదకత్వముబట్టు
శ్రుతివిభూషణంబు సుదతితతికిఁ
దరుణబృందమునకుఁ దలబంతి యట్టిపూఁ
దేఁటిపగిదిఁ జేరె బోటి యతని. ౩౧౬

అవ— నాయిక చెలికత్తె నాయకునితో ననుచున్నది.

క. తొలుతటలజ్జను బిమ్మట,
లలనామణి తనకళావిలాసప్రౌఢిన్,
వెలయించుఁజుమ్ము చెయువుల
నలువగు జవనికను వెడలునటిచందమువన్. ౩౧౭

అవ:—ఇట్టి నాయికా సాహచర్యమువలన నీకుఁ గాముకపీడ తప్పదని యొకఁడొకనితో నన్యోక్తితో ననుచున్నాఁడు.

క. కలయఁగఁ బోలయు పరిమళ
ములకుం బరవశతనొంది మొనకొని నినుఁబో
యలుపట్టరాఁగ నీ పా
క్కలి దాఁచఁగఁదావు గలదె? క్షితిహరిణంబా! ౩౧౮

అవ:—సామాన్య వనితతో నొకతె యనుచున్నది.

క. నిలువెత్తు ధనమునీకిడి
చెలువా! యువకుండునిన్నుఁ జేపట్టఁగఁ జా
పలదోషంబున మతిపెడ
తలఁబట్టెనె? మఱఁగినావు తమినొకవృద్ధున్. ౩౧౯

అవ:—నాయిక చెలికత్తె నాయకునితో ననుచున్నది.

క. దడిసందునుండి వెలువడి
పడుచుండును నినుపైనిఁ బడఁతుక చూపె
ప్పుడు మరునివాఁడి తూపనఁ
బడఁద్రోయుచు నెదురుపడిన వారలనెల్లన్. ౩౨౦

అవ:—దూతి నాయికతోఁ జీఁకటిపడుచున్నది. సంకేతమునకు బయలు దేరుమని చెప్పుచున్నది.

క. ననఁబోఁడి! నీదు చెలువుం
డనిపినదగు మదనలేఖ యక్షరములకే
తిని మింటరిక్కమొత్తము
కనుఁగవకున్ విందొనర్చుఁ గదె! చూడంగన్. ౩౨౧

అవ.—ఒకఁడు తన మిత్రునితో ననుచున్నాఁడు.

క. తన ప్రేలుచున్న కైశ్యం
బున నంటిన దుమ్ముదులిపి పొలఁతుక తెమి వ
చ్చిన నాదుకాళ్ళఁ గస్సి
టను మొదటన్ సిటఁబిమ్మటన్ గొని కడిగెన్. 331

అవ.—తననాయకున కితరనాయక సాదృశ్యమును సహింపని యొక తె యన్యోక్తితో మరొక తెతో ననుచున్నది.

క. అతికించుకొనియు క్రమ్మఱ
నతివనుదనఱొమ్మునంగుహారి యని తమిమై
నితరులుసల్లొనరించినఁ
జతుర్భుజునిసాటిఁబొందఁజాఁఁడురెభువిన్ ? 332

అవ.—అతిమానవతియగు సామాన్యవనితతో సఖియనుచున్నది.

ఆ. వె. అలుకబిగిసడల్ప కలరువిల్తుఁడుబల్మిఁ
గదలఁజేయుచున్నఁ గదలఁబోవు
దర్పశిలనుబోలి; తరుణి! నిన్నెవ్వండు
తరుణుఁడింకవచ్చిపొరలఁ జేయు ? 333

అవ.—నాయిక యొక్క చెలికత్తె నాయకునితో ననుచున్నది.

ఆ. వె. కనకకాంతి దెసలఁ గన్నులపంటవై
క్రమ్మఁగోర్కులూర మున్నురముగఁ
జెలువుగొలుపుకలికిపులిగోరు పతకంబుఁ
బోలె నిన్నుఁదాల్చె బాల యెడఁద. 334

అవ—నాయిక తననుండి ధనముఁ గోరుచున్నదేమో! యని సంశయించు నాయకునితోఁ జెలికత్తె యనుచున్నది.

క. వినినంతనె తగు శ్రుతిసుఖ
జనకంబయి నీదు పేరు సంగీతమనన్;
* ననఁబోఁడి మానికమునకుఁ
బనివడ దర్ధగ్రహంబు వన్నియ కాఁడా! ౩౩౫

అవ—నాయకుఁడు వయస్యునితో ననుచున్నాఁడు.

ఆ. వె. కౌఁగిలించినట్లు, కాంచుచు నున్నట్లు,
ముద్దులాడునట్లు, ముట్టునట్లు,
సలుపుచున్నయట్లు చక్కిలిగింతలు,
కలికికటికిరేఁ గలలఁ గాంతు. ౩౩౬

అవ—కోపమునఁ బ్రియునిఁదన్ని యావలకు గెంటిన నాయికతోఁ జెలికత్తె యనుచున్నది.

క. చరణ ప్రహారమాతని
శిరసున వడ్డించి గెంటిచీవాట్లిడినం
దరుణీ! చక్రాంకితుఁడయి
చరించు కాళియుఁడు జమునసకుఁ జేసుమిత్త్రా! ౩౩౭

అవ—ఒకతె వేరొకతెతో ననుచున్నది.

ఆ. వె. కన్నబిడ్డవోలెఁ గౌతుకావహముగాఁ
బెంచుచున్న చిలుక పిల్లమడసె
వ్యాధియేని లేకయనుచుఁ బాంధుఁడు విని
వెలఁది వలువతనముఁ దెలిసికొనియె. ౩౩౮

అవ—పూర్వనాయికయొక్క చెలికత్తె నాయకునితో ననుచున్నది.

క. కనుల హరించుచుఁ జొచ్చుచు
మనసున నీశ్యామ తొంటిమవ్వపుఁ బూఁబోఁ
డినిమాఁపె భిత్తి చిత్రం
బును గ్రమ్మిన ధూమలతిక పోలిక సఖుఁడా! ౩౮౯

అవ—ఒకతె యొకని ప్రవాసదినము నాఁటి ముచ్చటను దెలుపుచున్నది.

క. వేమాఱు లరుగుచుండును;
వేమాఱులు తిరుగుచుండు వెనుకకుఁ; గలికిన్
వేమాఱు కౌఁగిలించును;
వేమాఱులు చనుమనుమ వీడ్కోలిచ్చున్. ౩౯౦

అవ—నాయకుని ప్రేమాతిశయముఁ బడసి యభిమానవతియగు నాయికను గని పరనాయికాసఖి యన్యోక్తితో ననుచున్నది.

క. హరు శిరసెక్కితి నని తెగ
మురిసెను శశిరేఖ! యట్లుమురియకు; చండీ
చరణాబ్జ ధూళి దులిపెడు
తఱి నెఱిఁగెదు దీనిఫలము తడయుమొకత్రుటిన్. ౩౯౧

అవ—రతిసమయమున యువతి యువకుని మనస్సును బరాయత్తముఁ గావించుచున్నది.

క. అల చెట్టుకొమ్మ తుదఁగరు
వలి యూఁపెడుగూటియుయెలఁబండి రతిక్రీ
డలఁ బెనఁగుచు నిర్భయముగఁ
జెలఁగు పతగదంపతులను జెలువుఁడ! కనుమా! ౩౯౨

అవ— ఒకఁడొక సామాన్యవనితతో నన్యోక్తితో ననుచున్నాఁడు.

క. వినఁదగును మాకు సుధవలెఁ
గనఁదగు దాఁబాల నిందుకళ చందమునన్
నినుముట్టఁదగదు కేఁదగి!
యనయముఁ జెన్నఁటి భుజంగు లాడుచునుంటన్.

అవ— నాయకుఁడు నాయికా దూతితో ననుచున్నాఁడు.

ఆ. వె. తద్గుణంబుఁ జెవికిఁ దాఁకించి తద్దత్త
కుసుమచయము వంగి కొనుసఁగు నీకు
వశుఁడనైతి సకియ! వలరాజువింటికిఁ
బలెనె నేనకా డెవండుసైఁచు? ౩౪౪

అవ— దూతి తాను చెప్పినవానినిఁగాక పరుని చెట్టఁబట్టఁ దలఁచు
నాయికతో ననుచున్నది.

ఆ. వె. ఇందులేఖవోలె నింపు సొంపిల్లు నీ
వన్యుఁ జెట్టఁబట్ట ననుచితంబు
పరుఁడెవండుపట్టు వలరాజుచుఱకత్తిఁ?
బట్టుఁబొమ్ము! కాదు పఱపకున్న? ౩౪౫

అవ:— నాయకుఁడు నాయికతో ననుచున్నాఁడు.

ఆ. వె. ప్రాఁతగిల్లిపుచ్చి భ్రమరకీటంబులు
గొట్ట దుమ్మురాలు నట్టివింటి
వదలిమరుఁడు ముష్టి పరిమితమధ్యంబుఁ
గలుగు నిన్నుఁగొనును గలికి! యింక. ౩౪౬

అవ:— చెలికత్తె నాయికతో ననుచున్నది.

గీ. ఓచెలీ ! నీదుచనుల గోరొత్తులందుఁ
బొడమి జాఱెడు చెమ్మట బొట్లజాలు
పయిఁడిమొలనూలి వ్రాలుముత్తియపుసరము
వలెనె మెఱయుచుఁ గనువిందు గొలుపుచుండె. ౩౮౭

అవ:— చెలికత్తె నాయికతో ననుచున్నది.

గీ. కలవు బహుభంగములు ; పెక్కు గలవు రసము ;
లలవివర్తంబులును జాలఁ గలవు ; కలికి !
నదులయును గులటాంగనా నయనములయు
గతులెఱుంగవు సరళవు గాన నీవు. ౩౮౮

అవ:— మానమును వహింపక యార్జవమును బూనిన తరుణితోఁ జెలికత్తె యనుచున్నది.

క. తరుణులకుఁ గఱపెగిరిసుత
సరసత; "దాక్షిణ్యమునను సౌభాగ్యము ద
బ్బరయనివామ్యముఁ బూనియ
నిరంతరముఁ గులుకుచుంటివే" ననియుఁదగన్. ౩౮౯

అవ:— నాయిక చెలికత్తె నాయకునితో ననుచున్నది.

క. ననఁబోఁడిమొన్న మునిమా
పునఁ బేరఁటమునకు వచ్చిపోవునపుడు సం
దునఁబట్టి కౌఁగిలించితి
వనుంగుఁజెలి ! వచ్చిచూడు మద్దానివెతన్. ౩౯౦

అవ— నాయకుఁడు నాయికతో ననుచున్నాఁడు.

క. తలవాంచి నవ్వుచెడ నెడ
కలఁతిగఁ దాఁకియును దాఁక కరిగిన కోలఁదిన్

గలికీ! నామదిఁ దాఁకుచుఁ

గలంచు చున్నావుగదె చికాకుపఱచుచున్. ౩౯౧

అవ—నాయిక తనభర్త నేకూడవలెఁగాని పరపురుషులఁ గలియరాదని యనుచున్న చెలికత్తెతో ననుచున్నది.

గీ. చెలియ! చీఁకట్ల సందుగొందులను జరుగు
జారరతివోలె బతిరతిసౌఖ్య మిడునె?
కలుగఁ జేయదె? సుడిగాలికన్న హాయి
జాలవివరంబుఁ బడివచ్చు చల్లగాలి. ౩౯౨

అవ—తనకుఁ బొందరాని నాయికనుగాంచి మందమారుతము నుద్దేశించి యొకఁ డిట్లనుచున్నాఁడు.

క. రమణీయంబయి నఖపద
సముదాయం బలరుయువతి జఘనంబు వివ
స్త్రము నర్చి కొలిచి తేపు
ణ్యముఁ జేసితివో? సమీరణంబా! చెప్పుమా! ౩౯౩

అవ—అదృష్టశాలికి సిరి యయత్నముగనే లభించునని యొకఁడను చున్నాఁడు.

క. తనసర్వాంగం బొసఁగుచుఁ
బనిగొనకయ సెజ్జయందుఁ బండినయలసున్
ఘనపుణ్యవంతు సిరి పొం
దును బురుషాయితమొనర్చు తొయ్యలివోలెన్.

అవ—ఒకపక్షికుఁ డిట్లాశించుచున్నాఁడు.

ఆ. వె. వెలఁది మానికంబు తలపోసి తలపోసి
విరహ దుఃఖములను వెచ్చనూర్చు

చంగ మంగమునకు నమకఁ గౌఁగిటఁ గ్రుచ్చి
ముద్దులిచ్చునంత పోఁడిమున్నె? ౩౫౫

అవ—ఒకదాని ముచ్చట నొకతె చెప్పుచున్నది.

క. ఉలికులికిపడుచు వరవృకు
కులుకుచు మితిఁగడచి పతినిఁ గొలువంగా వెం
టలనెల్ల, గేస్తురాలికి
బలవత్సంచయము చొచ్చి భావముఁ గలఁచెన్. ౩౫౬

అవ—నాయకుఁడువయస్యునితో ననుచున్నాఁడు.

క. హారియించెనాదుమనసీ
తరుణినిఁ జెఱసాలఁ బెట్టి దర్పోద్ధతిమై
యురమునఁ గ్రుద్దుచు మొగమును
గఱచుచునలుపుదును బట్టికరపాశములన్ ౩౫౭

అవ—ఒకఁడొకతెతోననుచున్నాఁడు.

క. నడచుచు వెనుకకుఁ దిరుగుచు
సుడిగాలితృణంబుఁబోలెసుదతీమణి! నా
యెడఁదహారిం తెగయింతువు
వడఁకింతువు త్రిప్పిత్రిప్పిపఱతువయెటనో? ౩౫౮

అవ—నాయికయొక్క చెలికత్తె నాయకునితో ననుచున్నది.

క. తగునే? బహులక్షణవతి
యగుమా చెలిమిన్నయందరాంత్రురతోఁ బా
టుగనెంచధూర్త! జూదరి
కౌఁగిఁగోటియుఁగ్రుడ్డిగవ్వయును దుల్యముగన్. ౩౫౯

అవ—చెలికత్తె నాయకునితో ననుచున్నది.

క. అతివ వలకాఁక మూర్ఛా
వృతయయి నీపేరు తన చెవింబడ లేమన్
జతురంగ ఘుటికవోలెను
బ్రతిక్షణముః జావుదప్పి బ్రతుకుచునుండెన్. ౩౬౦

అవ—నాయిక చెలికత్తెతో ననుచున్నది.

క. చెమరించు నాదుమెయి స్వ
ప్నముచేతన; పగట నిద్దురను బోఁద్రోలున్;
రమణుని చందమున నిద్రా
ఘము వహియింపంగ నీదుఁగటిపయి వలువన్. ౩౬౧

అవ—దూతి నాయకునితో ననుచున్నది.

క. చెలికాఁడా! యూకాలిక
ఫలంబు లత దోహదమునఁ బడయువడువునన్
దలఁచుచుఁ దలఁచుచునినుమా
చెలి పువ్విలుతుని వహించెఁ జిన్నదియయ్యున్. ౩౬౨

అవ—నాయకుఁడు వయస్యునితో ననుచున్నాఁడు.

క. తరుణీస్తనజఘనంబులఁ
బరివృత్తింగొనుదాఁటి వ్రాలుచు నాచూ,
పరయంగఁ దీర్ఘకాకము
కరణి నదీతీరములను, గ్రాలును సఖుఁడా! ౩౬౩

అవ:—నాయకుఁడు వయస్యునితో ననుచున్నాడు.

గీ. చిఱుత యలుకను వహియించి చిగురుఁబోఁడి,
యలఁతి నవ్వులు సిగ్గులుఁ గొలఁదియార్పు

లలరఁ దాఁకకు తాఁకకు మనుచు జరిగి
పోయి మెలమెల్లఁగ గవాక్షమును బిగించె. ౩౬౪

అవ — నాయకుఁడు వయస్యునితో ననుచున్నాఁడు.

క. విదిలించుఁ గేలు; సైపఁక
రుదియించుం; బరిహసించు; గ్రుచ్చునఖంబుల్
హృది; గెలువఁ దలఁచుసన్నా;
సుదతిరతియె రతియితరము సుతజుఘ్ఞ మగున్. ౩౬౫

అవ — ఒకతె యొకదానిముచ్చటను దెలుపుచున్నది.

క. వలరాజుమంత్రజలమును
బలెఁజెలువుఁడు చిలుకరింపఁ బన్నీరంబుం
గలికి సివమెత్తియాడుచుఁ
బలుకు నసందర్భముగను బైఁబడుచును దగన్. ౩౬౬

అవ:— నాయిక చెలికత్తెతో ననుచున్నది.

క. కొలువఁడు మునుపటివలె; నను
వలపింపఁడు; సిగ్గువడఁడు స్వచరిత్రంబుల్
తలఁచియు; నమ్మఁడు నాపతి
చెలి! నాపాలిట నవోఢ సెత్తుగువయ్యెన్. ౩౬౭

అవ:— ఒకతె ముచ్చటను మఱొకతె వేఱొకతెతో ననుచున్నది.

క. చిరకాలమునకుఁ దనపతి
యురుదేరఁగఁ దరుణి కలపములఁ దిమెయిఁ గ
స్వజపక తెలిగోరొత్తుల,
మరులుగొలిపిమాయఁ జేసి మాటుచుఁగవిసెన్. ౩౬౮

అవ:— నాయిక నాయకునితో ననుచున్నది.

క. కురువులపై గుబ్బలపైఁ
బిఱుఁదులపై నెయ్యమెసఁగ విలసిల్లుచు మున్
సరసత గోరొత్తువలె న
పరక్తిఁ బొందితివి కాలపరిణతిఁ బ్రియుఁడా ! ౩౬౯

అవ:— నాయిక చెలికత్తె నాయకునితో ననుచున్నది.

క. కడుఁగడు నీరసముగఁ నీ
యెడఁ జొరఁబడు; వెడలునిలక, యీమా చెలి చె
ల్వ్యాడ ! వేవెలుంగులోఁ జొరఁ
బడునాజాబిలి వెలుంగు పగిదిని సతమున్. ౩౭౦

అవ:— ఒకతె మఱొకతెతో నన్యోక్తితో ననుచున్నది.

క. అతిసరసత్వము, సుకుమా
రత, కాంతిమయత్వ, మాంతరంబైనగుణ
ప్రతతియు నీదు శశస్వీ
కృతిదో శశిలేఖకో? యెఱిఁగించుఁగదే? ౩౭౧

అవ:— ఒకఁడొకనితో ననుచున్నాఁడు.

ఆ. వె. పండియున్న భర్తపాదంబులొత్తుచు
వెలఁది సురఁటిఁబట్టి వీచుచుండఁ
దలుపుసందునుండి తమిఁగాంచు మిండగాఁ
డూఁటాడిల్లుచుండె నుల్లమందు. ౩౭౨

అవ:—బహునాయికావల్లభునిఁ గోరుచున్న యొకనితో మరొకతె భంగ్యంతరమునఁ బలుకుచున్నది.

క. కలువలుఁ దమ్ములు గేదం
గులుమల్లెలు చూతములును గోట్లుగనుండన్
సులభములయి, యెలదేఁటి పొ
గులఁ బొందఁగ మరునివింటగుణభావంబున్. ౩౨౩

అవ—ఒకతె యొకముచ్చటను దెలుపుచున్నది.

క. తగినంత నిద్రలేమియె
యగుదీనికి వ్యాధిహేతువని వెజ్జువచిం
పఁగ నాచిన్నది సిగ్గిలె;
బిగిసె సవతి; దయితుఁడడఁగె; ప్రియసఖిమురిసెన్

అవ—నాయికయొక్క [illegible] నాయకునితో ననుచున్నది.

ఆ. వె. సతము రక్తురాలు సకియ; రాగముమాత్ర
మొగమునందు గురిజ పగిదిఁ దాల్చు;
ఔర ! మాటకారివగు నీవు రాగ మా
స్యంబునందుఁ జిలుక కట్లు చెలఁగు. ౩౨౫

అవ—ఒకతె యొకదాని ముచ్చటను దెలుపుచున్నది.

క. మునిమాఁపునందుఁ దనకాం
తుని చేతులఁ దూలిపడి రతులచేరేయె
ల్లనుబుచ్చి ప్రొద్దుటను ది
వ్వెను బెట్టఁగనవ్వి రొక్కపిల్లను సకియల్. ౩౨౬

అవ— నాయకుఁడు దూతితో ననుచున్నాఁడు.

క. పొలయలుకయగ్గినుడికిన
యలవెలఁదుక స్నేహభావ మతిదుర్లభమో
చెలియా! నినుదర్శించఁబలెఁ
బలు త్రిప్పలుత్రిప్పి దానిఁబడయఁ గలిగితిఁ. ౩౭౭

అవ— ఒకతె మఱొకతెతో ననుచున్నది.

క. ముగుదా! ప్రసన్నురాలుగ
నగుమీ! యని చెలికవలఁక, నళికి గృహిణికిన్
దగఁ బ్రియుఁడు వెడలెగది; చెలి
నగియె; సవతిపొగిలె; బాల నాసంగొనియెన్. ౩౭౮

అవ— నాయకుఁ డనుచున్నాఁడు.

క. చలిగాలి! నీప్రసాదము
కలిమిని మెయిముడిచి వలఁవఁగప్పి దిటముగా
వలకాఁక యెదనె రగులఁగఁ
జెలఁగుచెలిని ముగుదఁబోలె సేవింతుఁ దగన్. ౩౭౯

అవ—దూతి నాయికతో ననుచున్నది.

క. నివసించుచున్న రసమయ
మవునతని మహాశయంబునందు సతము న
ర్ణవమున బాడబశిఖవలె
లవమును గొనవార్ధి వృత్తి లలనామణిరో! ౩౮౦

వ—ఒకతె యొక తరుణదంపతుల ముచ్చటను దెలుపుచున్నది.

క. తరుణీ తరుణులు గూడిని
స్ఫురస్పరాపహృతదృఙ్మనస్కులగుచు నొం
డొరుపయిఁ బూజకు నెత్తిన
విరులు విసరుకొనిరి రెచ్చి బెట్టిదవుఁదమిన్. ౩౮౧

వ—చెలికత్తె నాయకునితో ననుచున్నది.

గీ. సురఁటి పెనువీవులకుడస్సి కరయుగంబు
వ్రాలుచున్నది సకియకు రమ్యమూర్తి !
ముగియ దుద్వర్తనము మేసిఁ బుట్టుచెమటఁ
బొమ్మ ! కొంతావలకునద్ది ముగియుదాఁక. ౩౮౨

వ—దానిపతి మూఢుఁడగుటచే నదియును మూఢురాలని యనుచున్న యుపపతితో మాఱుపలుకుచున్నది.

క. పతివట్టి యెడ్డెనిజముగ;
రతికళఁ దన తెలివిఁ గఱచె రమణీమణి మృ
త్ప్రతిమకడ నేకలవ్యుఁడు
వితతంబు ధనుష్కళాప్రవీణతఁ బడసెన్. ౩౮౩

వ—దూతి నాయికతో ననుచున్నది.

క. చెలి ! సౌభాగ్యము మానము
గలయతని నలక్ష్యపఱచి కలఁపఁగ నీవ
చ్చెలువుఁడు భస్మస్నానము
సలిపినగతి మెఱయు విరహవిశదరుచిఁ గొనియెన్. ౩౮౪

అవ—ఒకతె యొకదాని ముచ్చటను దెలుపుచున్నది.

క. చెలికత్తె వేసమునుగొని
తలదువ్వును; బూలుముడుచుఁ; దళుకు మెయి దిద్దుం
దిలకఁ; మలందును గంధము;
వెలఁదికి మిండండు దాని పెనిమిటియెదుటన్. ౩౮౫

అవ—తన మగఁడు చక్కనివాఁడైనచో నాతని నేప్రేమింపఁగలయునని యొకతె యనఁగా నాయిక యనుచున్నది.

క. ననమన్మథుఁ డీతండని
జవరాండ్రెల్లరు నుతింత్రు సకియా! యవి న
చ్చవు నాకు మగఁడు గావుట
నవని నమృతమైన విషమ యాపథమన్నన్. ౩౮౬

అవ—ఇట్టి చీఁకటిలో నేనటకెట్లు వత్తునని యనుచున్న నాయికతో దూతి యనుచున్నది.

గీ. చిమ్మచీఁకట్ల రాత్రులఁ గ్రుమ్మరిల్లు
సొగసుకత్తియలకు దారిఁ జూపుచుండు
మానికపు దివ్వియలు నెత్తిపైనిఁ దాల్చి
చిలువ మొత్తంబు వెఱపేల? చిగురుఁబోడి! ౩౮౭

అవ—నీ కటాక్షపాతము చేత నే యాతఁడు ధృతి వడలి యున్నాఁడని దూతి నాయికతో ననుచున్నది.

క. వెలువడి సౌధగవాక్షముఁ
జెలియా! నీ చూపు వానిస్థితి మార్చి హిమా
చల విస్ఖలితవియన్నది
బలిమిని నైరావతంబు బలె హరియించెన్. ౩౮౮

అవ:——నీకు భార్యయుంటవలన నీతో మైత్రి నాకుఁ జిరస్థాయిగా నుండ
దని యనుచున్న నాయికతో నాయకుఁ డనుచున్నాఁడు.

క. తరుణీమణి ! సహధర్మిణి
పరిచ్ఛదము సంశయముగఁ బరిచర్యకె ; డె
ప్పరమగు హిమదినమున సుఖ
పఱచునొకో ? గొడుగునీడ పరికింపుమెదన్. ౩౮౯

అవ:——లక్ష్మీ సరస్వతుల పరిచయము నొకఁడు తెలుపుచున్నాఁడు.

క. ఎలయించుం బణ్యాంగన
వలెమిక్కిలి కలిమికొమ్మ పరిచయలవమున్
నిలుపదుమదిని ; సరస్వతి
కులసతివలె జన్మ జన్మకును విడువదొగిన్. ౩౯౦

అవ:——నాయకుని చెలికత్తె నాయికతో ననుచున్నది.

క. చెలువా ! చతురాస్యుఁడు ని
చెలువుఁడు వైముఖ్యమొల్లు సిద్ధించు నీఁకస్
నలువవలె నేకచిత్తుఁడు
లలితుఁడు ప్రియతముఁడు స్మరకళాజ్ఞుఁడు సుమ్మీ !

అవ:——సౌందర్యాది గుణములుగల నాయకుఁడేల పరాంగనాసక్తుఁడై
యుండెనని తర్కించుచున్న నాయికతో నాయికా సఖియను
చున్నది.

క. చెలియా ! మధురుఁడు వక్రుఁడు
కళాధరుఁడయ్యాను నీవు కాంతుఁడుకాని
యిలపయిఁ బ్రతిపచ్చంద్రుఁడు
బలెనకలంకుఁడు ద్వితీయఁ బరికింపఁడొగిన్. ౩౯౧

:—మానవతియగు నాయికతోఁ జెలికత్తె యనుచున్నది.

క. కలికీ! వినునాపలుక
శ్రులఁజక్కఁగఁదుడుపుమిదుము శోణరుచులఁ గ
న్నులఁ గాటుక; నొక్కటనీ
చెలువుఁడు గనునల్లకల్వచెందమ్మిజిగుల్. 3౯3

:—ఆపె విరహదుఃఖితయై నీ యాశ్రయమును గోరుచున్నదని నాయిక చెలికత్తెతో ననుచున్నది.

క. బల్లపప్పుసలాకవోలెను
వెలుకంబాఱియుఁ గృశించి గడుమానె
చ్చెలిమిన్నఁగేలఁ దాఁ
జలించి నీయిచ్చఁబట్టి యుంచు సఖా! 3౯౪

:—ఒకమిండని ధూర్తి యొక తెతో న్నది.

క. కలికీ! యెచ్చటనిముదు
సలిపెనిమిటి దాఁపురించె జప్పఁవగు నీ
కలసిరికిలోభివలెఁ గ
న్నులఁబడఁగావంబడంగ నోచితివె? యిసీ! 3౯౫

:— నాయకుఁడు వయస్యునితో ననుచున్నాఁడు.

వె. జగడమాడి మాఱుశయ్యపై నిఁ బరుండి
కలికి, సకియఃకిటికికడకువచ్చి
దాని కథ నెఱింగి ధ్వనిఁజేసిజళిపింప
వచ్చి మెల్ల నాదుప్రక్కఁబండె. 3౯౬

అవ—అవమానితుఁడగు నాయకునితో నాయిక యనుచున్నది.

క. నవ్వుదువు కాలందన్నఁగ,
బవళింతువు నేల గెంటఁ బాన్పున నుండిన్;
రవులింతు చిలిపి పనులన్;
నివర్తిలవు నామెడంద; నిస్నేమంగున్. ౩౯౬

అవ—నాయకునియందుఁగల నాయికాసక్తిని దూతి తెలుపుచున్నది.

ఆ. వె. నిన్న పగటిపూట నిద్రలో నినుఁగూర్చి
పాటమా సెలంత పలవరింప
సవతి నవ్వె; నత్త దివులొందె; ...త్త
మూసిరంత దాని మొగము ...లు. ౩౯౭

UNIVERSITY OF HYDERABAD LIBRARY S. N. Reddy

అవ—ఒకఁడనుచున్నాఁడు.

క. కనకనలాడుచు మోహం
బను నిమిషముఁ గ్రొత్త క్రొత్త య... నిం
ధనముల వెదకుచు నుండును
దనివింగాని చల్లఁబడద తగ నన్నిటికిన్. ౩౯౮

అవ—నాయిక చెలికత్తెతో ననుచున్నది.

క. చురచురలాడుచుఁ గడుఁ దీ
వ్రతరమయిననుఁ గాల్చుచుండె వలకాఁక సతం
బరుఁ గాఢిఖుందు సూర్యకాంతము
కరణిన్ బట్టున్; సుఖయింతు బూదిఁ గావింపంగన్. ౩౯౯

UNIVERSITY OF HYDERABAD
LIBRARY
T HYDERABAD ( A. P. )

Cl. No. 81 Acc. No. 29256

G174S DATE DUE

DURATION OF LOAN — Not later than the last date stamped below, failing which fine as per Library Rules will be charged.

| | | |
|---|---|---|
| | | |
| | | |
| | | |
| | | |
| | | |
| | | |
| | | |
| | | |
| | | |
| | | |
| | | |

UNIVERSITY OF HYDERABAD LIBRARY

T

Acc. No. 29256

Call No. 81 G74S

Author [illegible]

Title [illegible]

# UNIVERSITY OF HYDERABAD

LIBRARY

HYDERABAD (A. P.)

1. Books / Journals should be returned on the due date.

2. Borrowers are responsible for every book / journal taken by them and will be expected to pay for any book / journal damaged, defaced or lost.

**Help to keep the book fresh and clean**